
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 11, నవంబర్ 2024 16 పేజీలు



## ఓటర్ల నమోదు ప్రక్రియను ప్రోత్సహించేందుకు ప్రణాళికలు



జిల్లా కలెక్టర్ హనుమంత రావు

16లో..

# చేనేత ఎన్నికల ముహూర్తం ఎప్పుడో..?



2లో..

పాలకవర్గాలు లేక చతికిలబడుతున్న సంఘాలు

ఇప్పటికే 11 పర్యాయాలు పాత పాలకవర్గాలకే బాధ్యతలు

6 ఏళ్లుగా 6 నెలలకు ఒక్కసారి 11 దపాలుగా ఎన్నికలు వాయిదా

**భువనగిరి, ప్రభాత వార్త:** ఆరేళ్ళుగా పర్సన్ ఇంచార్జిల పాలనలోనే చేనేత సహకారసంఘాలు కొనసాగుతున్నాయి. ఎన్నికలను ఇంకెన్నేళ్ళు వాయిదా వేస్తారని పలువురు చేనేత కార్మికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే చేనేత సహకార సంఘాలకు కొత్త పాలకవర్గాలు లేక చతికిలపడుతున్నాయి. పాత పాలకమండళ్ల పదవీకాలం ఆరు నెలల ఒకసారి ప్రభుత్వం పొడిగిస్తూ వస్తుంది. ఇది ఇలా ఉండగా నేతపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల సంక్షేమానికి ఏర్పాటు చేసిన చేనేత పారిశ్రామిక సహకార సంఘాలకు ఎన్నికలు జరగకపోవడంతో పాత పాలకవర్గాన్నే కొనసాగిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకొంటుంది. ఇప్పటికే 11 పర్యాయాలు పాత పాలకవర్గాలకే బాధ్యతలు అప్పగించిన జౌళీశాఖ అధికారులు ఈసారైనా ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉన్నారా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఐదేళ్లకోమారు జరగాల్సిన చేనేత సహకార సంఘాల ఎన్నికలపై ఇప్పటికీ సందిగ్ధం వీడలేదు.

## మిర్యాలగూడలో శాంతిభద్రతల పరిరక్షణకు
# గాంధీనగర్‌లో నాకాబంది



2లో..

మాదక ద్రవ్యాలను గుర్తించే శిక్షణ పొందిన డాగ్‌స్కాడ్‌తో తనిఖీలు

సరైన పత్రాలు లేని 30 ద్విచక్రవాహనాలు, రెండు ఆటోలు స్వాధీనం

వివరాలు వెల్లడించిన మిర్యాలగూడ డిఎస్‌పి

**మిర్యాలగూడ, ప్రభాతవార్త :** మిర్యాలగూడ పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో ఆదివారం రాత్రి మిర్యాలగూడ డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు అధ్వర్యంలో నాకాబంది(కార్డెన్‌సెర్చ్) నిర్వహించారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని ఇద్దరు సిఐలు, నలుగురు ఎస్‌ఐలు, 40మంది పోలీస్ సిబ్బందితో పాటు మాదకద్రవ్యాలను గుర్తించే ప్రత్యేక శిక్షణ పొందిన డాగ్‌స్క్వాడ్‌తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. సరైన దృవపత్రాలు లేని 30 ద్విచక్రవాహనాలు, రెండు ఆటోలు, వాటిని నడుపుతున్న కొంతమంది వ్యక్తులను అదులోకి తీసుకున్నట్లు డిఎస్‌పి వెల్లడించారు.

# సీఎంఆర్ గడువు పెంపు



2లో..

బకాయిల వసూలుకు చర్యలు

డిఫాల్ట్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు నిలిపివేత

ధాన్యం నిల్వ ఉండటంతో బకాయిల వసూలుకు గడువు పెంపు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** రాష్ట్ర ప్రభుత్వం కోరిక మేరకు కేంద్ర ప్రభుత్వము సిఎంఆర్ బకాయిలు చెల్లింపుకు మిల్లర్లకు మరో అవకాశం కల్పిస్తూ గడువు ఈనెల 30 వరకు పెంచింది. గత కొంతకాలంగా గడువు పెంచుతూ వస్తున్నప్పటికీ మిల్లర్లు మాత్రం సీఎంఆర్ చెల్లించే విషయంలో మొండికేస్తున్నారు. దీంతో సంబంధిత శాఖ అధికారులు మిల్లర్లకు నోటీసులు కూడా ఇచ్చిన సంగతి తెలిసిందే. కొందరి పై కేసులు కూడా పెట్టారు. అయినప్పటికీ మిల్లర్లు సిఎంఆర్ బకాయిలు ఇవ్వకపోవడంతో మరో గడువు ఇచ్చి మిల్లర్లపై ఒత్తిడి తెచ్చి బకాయిలు వసూలు చేయనున్నారు. మిల్లుల్లో ధాన్యం నిల్వ ఉన్నప్పటికీ బకాయిలు ఇవ్వడం లేదని గుర్తించిన అధికారులు తనిఖీలు ముమ్మరం చేయనున్నారు.

# చేనేత ఎన్నికల ముహూర్తం ఎప్పుడో..?

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి జిల్లాలో వ్యవసాయం తర్వాత చేనేత వృత్తి వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తోంది. జవసత్వాలు కోల్పోతున్న చేనేత సంఘాలకు కొత్త పాలకవర్గాల ఏర్పాటుతో పూర్వవైభవం వస్తుందనే ఆశలో నేతన్నలున్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఓసారి పదవీ కాలాన్ని పొడిగిస్తూ వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఎన్నికలు నిర్వహించి చతికిలబడుతున్న చేనేత సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహిస్తుందని చేనేత కార్మికులు ఆశగా ఎదురుచూపులు చూస్తున్నారు. సహకార సంఘాలకు చివరగా 2013, ఫిబ్రవరి11న ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికైన పాలక వర్గాల గడువు 2018, ఫిబ్రవరి 10 నాటికి ముగిసింది. అప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు వాయిదావేస్తూ వస్తోంది. నిధులు మంజూరు చేయకపోవడంతో సంఘాల నిర్వహణ తూతూమంత్రంగా కొనసాగుతోంది. అధ్యక్షుడికి నామమాత్రపు అధికారాలు ఉండటంతో సొసైటీలకు వచ్చే పథకాలకు లబ్ధిదారుల ఎంపిక, కొత్త సభ్యులచేరిక వంటి కార్యక్రమాలు జౌళీశాఖ అధికారుల కనుసన్నల్లో కొనసాగుతున్నాయని ఆయా సంఘాల అధ్యక్షులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సహకార సంఘాల సాధారణసమావేశంతో పాటు సభ్యుల సమావేశాల నిర్వహణ, సిబ్బంది వేతనాలు సైతం చెల్లించలేని పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. 11 దఫాలు పర్సన్ ఇంచార్జిలకు బాధ్యతలు అ ప్పగిస్తూ వచ్చింది.రాష్ట్ర ప్రభుత్వం ప్ర తీఐదేళ్లకుఒకసారినిర్వహించాల్సి న చేనేతసహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలిసి ఉంది.. గత 6 ఏళ్లుగా 6 నెలలకు ఒక్కసారి 11 దఫాలుగా గడువును పొడిగిస్తూ చేనేతరంగాన్ని నిర్వీర్యం చేస్తోందన్న విమర్శలు ఎదురవుతున్నాయి. . గతంలో ఉన్న పాలకవర్గాలకే పర్సన్ ఇన్ చార్జీగా బాధ్యతలు అప్పగిస్తూ వస్తోంది.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చేనేత, మరమగ్గాలు కలిపిమొత్తం 85 సహకార సంఘాలు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారుగా 34వేల మంది కార్మికులు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 43 సహకార సంఘాలు, 7మరమగ్గాలు సంఘాలు ఉన్నాయి. ఇందులో మొత్తం 21,882 మంది చేనేత మంది కార్మికులు ఉన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు రాలేదని ,సంబంధిత శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మరోసారి ఇలాంటి తరుణంలో సహకార సంఘాలకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తుందా లేక మరోదఫా కూడా పొడిగిస్తుందా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# సీఎంఆర్ గడువు పెంపు

మొదటి పేజీ తరువాయి

ఈనెల 30 లోపు తనిఖీలు నిర్వహించి బకాయిలు వసూలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. దీంతో మిల్లర్లు ఆందోళన చెందుతున్నారు. సీఎంఆర్ పై గట్టి నిఘా ఉంచనున్నారు. నిబంధనలకు అనుగుణంగా బియ్యము ఉండేలా చూడాలని రేషన్ బియ్యం తిరిగి సీఎంఆర్ కు రాకుండా అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వము జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 202324 వానాకాలం, యాసంగి సిఎంఆర్ పెట్టని మిల్లర్లకు ఈనెల 30 వరకు గడువు ఇచ్చారు. 202425 వానాకాలం సిఎంఆర్ ధాన్యం వస్తున్న నేపథ్యంలో బియ్యం సేకరణకు ప్రభుత్వము గడువు పెంచింది. ఈసారి కఠిన నిబంధనలు అమలు చేస్తున్నారు. మిల్లర్లకు ధాన్యం కేటాయించే విషయంలో ఆచితూచి అధికారులు వ్యవహరించనున్నారు. డిఫాల్ట్ బిల్లులను పక్కకు పెట్టి బకాయిలు లేని మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని కేటాయించనున్నారు. ప్రస్తుతము ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్నిచోట్ల వానాకాలం ధాన్యం కొనుగోలుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సంగతి తెలిసిందే. బకాయిలు లేకుండా బ్యాంకు గ్యారంటీలు ఇచ్చిన మిల్లులకు మాత్రమే ధాన్యము కేటాయింపులు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సీఎంఆర్ లో భాగస్వాములు అవుతున్న మిల్లులు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో పచ్చి బియ్యం మిల్లులు 24, బయలు బియ్య మిల్లులు 40 ఉన్నాయి. నల్గొండ జిల్లాలో పచ్చి బియ్యం మిల్లులు 22 బాయిల్డ్ బియ్యం మిల్లు లు 63 ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో పచ్చి బియ్యం 12, బాయిల్డ్ బియ్యం మిల్లు లు 35 ఉన్నాయి. బ్యాంకు గ్యారెంటీ లపై మిల్లులకు ధాన్యం కేటాయించే విషయం ఆధారపడి ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వందకు పైగా డిఫాల్ట్ మిల్లులు ఉన్నాయి. వీరంతా ఈనెల 30 లోపు సీఎంఆర్ బకాయిలు చెల్లించకపోతే ఈ వానాకాలం ధాన్యం కేటాయించటం కష్ట సాధ్యమవుతుంది. సీఎంఆర్ సక్రమంగా ఇచ్చిన మహిళలకు 10 శాతం బ్యాంకు గ్యారెంటీతో ధాన్యం కేటాయిస్తారు. మంత్రివర్గం నిర్ణయం ప్రకారం కేటాయింపులు చేస్తున్నారు. షరతులు విధించడంతో మిల్లర్లు ఇబ్బందులు పడుతున్నారు. అవసరమైతే గోదాములకు సైతం ధాన్యాన్ని తరలించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గోదాములను, ఖాళీ స్థలాలను సిద్ధం చేసి ధాన్యాన్నితరలించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో ఇప్పటికే గోదాములు సిద్ధం చేసి ఉంచారు. ఏది ఏమైనాప్పటికీ మిల్లర్లు ఎప్పటికైనా సీఎంఆర్ బకాయి లు చెల్లించే విషయంలో నిర్లక్ష్యం చేయకుండా చెల్లిస్తే వెంటనే ధాన్యాన్ని కేటాయించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. బ్యాంకు గ్యారెంటీ కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ఈనెల 30 లోపు మిల్లులపై నిఘా ఉంచి నిల్వ ఉన్న ధాన్యాన్ని పరిశీలించి సిఎంఆర్ బకాయిలు చెల్లించేలా పకడ్బందీ చర్యలు తీసుకునేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు.

# మిర్యాలగూడలో శాంతిభద్రతల పరిరక్షణకు గాంధీనగర్‌లో 'నాకాబంది'





మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిర్యాలగూడలో ఈ మధ్యకాలంలో విపరీతంగా గంజాయి పట్టుబడడం, వీధి పోరాటాలు జరగడం తదితర అసాంఘీక కార్యక్రమాలు ఎక్కువగా వెలుగు చూసిన నేపథ్యంలో జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాలను గుర్తించేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన డాగ్‌స్క్వాడ్‌ను నల్లగొండ నుండి రప్పించి తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు,అసాంఘీక కార్యక్రమాలను ఉక్కుపాదంతో అణిచివేసేందుకు ముందు ముందు మరిన్నితనిఖీలు చేపడుతామన్నారు. నెంబర్‌ప్లేట్, సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని డిఎస్‌పి హెచ్చరించారు. ముఖ్యంగా నెంబర్‌ప్లేట్లను తారుమారు చేసి తప్పుడు నెంబర్ ప్లేట్లతో వాహనాలు నడిపే వారిపై చీటింగ్ కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. అయన వెంట సిఐలు కోట కరుణాకర్, పి.నాగార్జున,ఎస్ఐలు శ్రీనునాయక్, కృష్ణయ్య, శేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్, ఎఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిక్కిరిసిన భద్రాద్రి

**-వైభవంగా రామయ్య కల్యాణం**
**-అధిక సంఖ్యలో వీక్షించిన దంపతులు**
**-భద్రాద్రి రామయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తజనం**
**-భక్తుల సేవలో తరించిన దేవస్థాన యంత్రాంగం**
**-పర్యవేక్షించిన దేవస్థాన ఈవో ఎల్.రమాదేవి**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు.కార్తీక మాసం కావడం ఆదివారం సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం చేరుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ముందుగా అర్చక స్వాములు కోటి రామస్వరూప్ భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్లార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

**-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం, శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్.రమాదేవి పర్యవేక్షించారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. అదేవిధంగా భక్తులందరికి సరిపడా లడ్డూ, పులిహోర, చక్కెర పొంగలి తదితర ప్రసాదాలను అందుబాటులో ఉంచారు. స్వామి వారి దర్శనాన్ని పూర్తి చేసుకున్న భక్తులు కొందరు పర్ణశాల, పాపికొండల విహార యాత్రకు పయనమయ్యారు.

# ఏకలవ్య పాఠశాల విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి విషమం

**-ఏరియా చికిత్స పొందుతున్న విద్యార్థిని ఆరోగ్య పరిశీలించిన ఎమ్మెల్యే డా.తెల్లం**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఏకలవ్య మోడల్ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న పెద్దనల్లబెల్లి గ్రామానికి చెందిన ఓ విద్యార్థిని శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గత మూడు రోజుల క్రితం ఏకలవ్య పాఠశాల సిబ్బంది ఆ విద్యార్థిని తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి విద్యార్థిని యొక్క ప్రవర్తన సరిగా లేదని ఇంటికి పంపించారు. స్వగ్రామం వెళ్ళిన తరువాత ఆ విద్యార్థిని మనస్థాపానికి గురై శనివారం ఇంట్లో ఉన్న గడ్డిమందును సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను కుటుంబసభ్యులు గమనించి వైద్యచికిత్సల నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉన్నట్లు తెలిసింది. జరిగిన సంఘటనను కుటుంబసభ్యులు, గ్రామస్తులు భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుకు, భద్రాచలం ఐటిడిఏ పీవోకు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ఆదివారం భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ విద్యార్థినిని పరిశీలించి ఆమె పరిస్థితిపై వైద్య సిబ్బందిని కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. కేవలం పాఠశాల నుంచి ఇంటికి పంపించిన కారణం చేతనే మనస్థాపానికి గురై ఈ అఘాయిత్యానికి పాల్పడిందని తల్లిదండ్రులు ఎమ్మెల్యే ముందు మొర పెట్టుకున్నారు. ప్రస్తుతం ఆ విద్యార్థిని ఇన్‌సెంటీవ్ కేర్ యూనిట్‌లో చికిత్స పొందుతుంది.

# రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ పర్యటనను జయప్రదం చేయండి

**చౌటుప్పల్, నవంబర్ 10 ప్రభాతవార్త**

బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా॥కె.లక్ష్మణ్ ఈ నెల 11న చౌటుప్పల్ పర్యటనను జయప్రదం చేయాలని బిజెపి మండల, పట్టణ అధ్యక్షులు చినుకని మల్లేశం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి



పార్టీ శ్రేణులను కోరారు. ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, జైకేసారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి రైతులతో మాట్లాడటం జరుగుతుందని, పార్టీ శ్రేణులు తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు మునగాల అమరేందర్‌రెడ్డి, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, లగ్గోని పాండు, పబ్బతి శేఖర్, పగిళ్ల కిరణ్‌కుమార్‌రెడ్డి, జక్కలి శ్రీశైలం తదితరులున్నారు.

# విద్యానగర్‌లో సిసి రోడ్డు నిర్మాణాలు

**చౌటుప్పల్, నవంబర్ 10 ప్రభాతవార్త**

చౌటుప్పల్ పట్టణంలోని విద్యానగర్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడం కోసం కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణంలోని విద్యానగర్‌లో బొబ్బిళ్ల మురళి నివాసం, బొద్రాయి పక్కన చేపట్టిన సిసి రోడ్డు పనులను ఆయన ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఎంఎస్.గార్డెన్స్‌లో ఆదివారం 11వ వార్డుకు చెందిన గంజి



క్రాంతి కుమార్ వివాహ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, స్థానిక కౌన్సిలర్ తాదూరి శిరీష పరమేష్, రామాలయం గుడి చైర్మన్ బొబ్బిళ్ల మురళి, గోశిక వినయ్, చెరుకు లింగస్వామి, ఉప్పాగుల నాగరాజు, సుర్వి మల్లేశం, సాయి, ముద్దం సత్తయ్య తదితరులున్నారు.

# రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన వెల్లంకి విద్యార్థులు

**రామన్నపేట, నవంబరు10 ప్రభాతవార్త**

మెద్చల్లో జరుగనున్న తెలంగాణ రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు మండలంలోని వెల్లంకి ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదిమంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుల టి.సురేందర్‌రెడ్డి ఆదివారం విలేకరులకు తెలిపాడు. ఇటీవల దేవరకొండలో జరిగిన అండర్ 17 జిల్లాస్థాయి రగ్బీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన జి.అభినయశ్రీ, ఇ.శివలీల, సి.హెచ్ శ్రీలక్ష్మి, జి.అవంతిక, కె.తనుశ్రీ, జి.అక్షయ, ఎన్. వైష్ణవి, జె.చైతన్య, డి.అక్షితలు ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపియ్యారు. మెద్చల్లో త్వరలో మూడురోజుల పాటు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు వారు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, వారికి శిక్షణనిచ్చిన పి.ఈ.టి రేణుకను ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, సి.హెచ్ యాదగిరి, పారిజాత, ఉమామహేశ్వరి, స్వప్న, హేమలతలు అభినందించారు.



# సమగ్ర సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి: జిల్లా అడిషనల్ కలెక్టర్

**శ్రీనివాస్ హోలియా, ప్రభాతవార్త నవంబర్10:**

సమగ్ర కుటుంబ సర్వేనుపారదర్శకంగా నిర్వహించాలని నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో జరిగిన స్పెషల్ సర్వే క్యాంపెయిన్లో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు సర్వేలోఫ్లార్మెట్ ప్రకారం సమగ్ర వివరాలను జాగ్రత్త గా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ వై. రఘు, ఆర్ఐ నవీన్, ఏఎస్ఓ రవినాయక్, గోవిందమ్మ, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బొంకూరి మధు కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవారత్న పురస్కారం

**గోదావరిఖని,ప్రభాత వార్త: ........**

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధును....కరీంనగర్ (సుడా) శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ, చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ లు, శాలువాతో ఘనంగా సన్మానించారు, జనసేన పత్రిక వార్షికోత్సవం సందర్భంగా, వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని గుర్తించి ఆదివారం, కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో,సత్కరించారు, దళిత బహుజన అణగారిన



వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఎన లేని, కృషి చేస్తున్న బొంకూరి మధుకు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా రత్న పురస్కారం అందచేసి శాలువాతో సన్మానించి పురస్కారం సర్టిఫికెట్ అందజేశారు, ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు,

# లయన్స్ క్లబ్బుకు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రశంస పత్రం

**సుల్తానాబాద్ ప్రభాతవార్త....**

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అప్రిషియేషన్ సర్టిఫికెట్ సుల్తానాబాద్ 11 క్లబ్ కు దక్కింది. మండల పరిధిలోని" ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్" మిషన్ 1.5 కార్యక్రమంలో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా 15 లక్షల మంది లయన్స్ క్లబ్ సభ్యుల సభ్యత్వ నమోదు చేరుకోవడమే లక్ష్యంగా సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన సభ్యులను చేర్పించి సభ్యత్వ నమోదుకు కృషి చేసినందుకుగాను అభినందనలు తెలియజేస్తూ..



ఖిలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అప్రిషియేషన్‌ఖి సర్టిఫికెట్లను క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ జిల్లా కోఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్ లకు ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు.

# పుట్టుకతోనే నుదుటిన బొట్టు

**పాలకుర్తి ప్రభాతవార్త :**

మండలంలోని బసంత నగర్ ఒరియా కాలనీ కి చెందిన లలిత్ సతనామి, లిప్సా సతనామి దంపతుల కు ఈనెల రెండవ తారీఖున పుట్టిన పాప నుదుటిన గుండ్రటి ఎర్రటి బొట్టుతో జన్మించడం ఆ కుటుంబంలో ఆశ్చర్యం సంతోషం వ్యక్తం అవుతుంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన లలిత్ శతనామి లిప్సా సతనామి దంపతులు గత 40 ఏళ్ల నుంచి బసంత నగర్ లో ఉంటున్నారు. వీరి కుటుంబీకులు స్థానిక సిమెంట్ కంపెనీలో పనిచేస్తుంటారు. అయితే గతనెల రెండవ తారీఖున అమావాస్య రోజున లిప్సాకు పుట్టిన పాప నుదుటిన ఎర్రటి బొట్టుతో పుట్టడం వారు అదృష్టంగా భావిస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

# కుటుంబ సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

**నల్లగొండ నవంబర్ 10 ప్రభాతవార్త**

కుటుంబ సమస్యలతో ఒక వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య



చేసుకున్న సంఘటన ఆదివారం నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సైదా బాబు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ పట్టణంలోని లైన్ వాడ కు చెందిన కడారి వెంకున్న అలియాస్ ( కోటి) తన కుటుంబ సమస్యలతో నల్లగొండ రూరల్ పరిధిలోని మునుగోడు రోడ్డు లక్ష్మీరెడ్డి తోట దగ్గర ఏర్పాటు చేసిన మహీంద్ర హీల్స్ వెంచర్ లో శనివారం రాత్రి వేపచెట్టుకు చీర సహాయంతో ఉరిపెట్టుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు కోటి నల్గొండ పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండే వాడని పేర్కొన్నారు. మృతుడి కుమారుడు కల్యాణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# పట్ట పగలే చోరీ

**చిట్యాల, నవంబర్ 10, ప్రభాతవార్త**

పట్ట పగలే చోరీ జరిగిన సంఘటన చిట్యాల పట్టణంలో చోటు చేసుకుంది. ఎస్ఐ ధర్మ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక భవాని నగర్ కాలనీకి చెందిన ఏనుగు నర్సిరెడ్డి ఆదివారం ఉదయం బంధువుల ఇంట్లో పెళ్లికి వెళ్ళాడు. తిరిగి ఇంటికి వచ్చేసరికి తాళం పగలగొట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చాడు. గుర్తుతెలియని వ్యక్తులు బీరువా తాళం పగలగొట్టి బీరువాలో ఉన్నటువంటి రెండు తులాల బంగారు గొలుసు ఇరవై ఒక్క తులాల వెండి 6000 నగదును దొంగిలించినట్లు నిర్ధారించారు. నర్సిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జీవన విధానంతో మధుమేహాన్ని నియంత్రించవచ్చు

**- డాక్టర్ శివశంకర్‌రావు**

**జనగామ టౌన్, నవంబరు 10 ప్రభాతవార్త :**

మన రోజువారి జీవన విధానంతో మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవచ్చునని లయన్స్‌క్లబ్ జనగామ బి బాయ్స్ అధ్యక్షుడు, ఫిజియోథెరపీ వైద్యుడు డాక్టర్ డి.శివశంకర్‌రావు అన్నారు. ఆదివారం ఉదయం లయన్స్‌క్లబ్ బి బాయ్స్ ఆధ్వర్యంలో జనగామ దుర్గానగర్‌లోని బతుకమ్మ కుంట ప్రాంతంలోనిర్వహించిన ఉచిత మధుమేహ (షుగర్) నిర్ధారణ పరీక్షా శిబిరంలో పాల్గొని సేవలందించారు. ఉదయం వాకర్స్ అధికంగా పాలొనగన్న శిబిరంలో డా.శివశంకర్ మాట్లాడుతూ మానసిక ఒత్తిడి, నియమం లేని ఆహారపు అలవాట్లు, మరెన్నో ఇతర కారణాల వల్ల మధుమేహం వ్యాధి వచ్చినా భయపడవలసిన పనిలేదని అన్నారు. ఐతే ఆహారం విషయంలో క్రమశిక్షణ, నడక, వ్యాయామం తదితర విషయాలలో క్రమంగా పాటించడం వల్ల మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవడం సులభమేనని అంటూ అందరూ పాటించాలని సూచించారు. ఈ రోజు శిబిరంలో 120మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి సలహాలు ఇచ్చినట్లు క్లబ్ కార్యదర్శి ఎం.బాలకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి కె.అనిల్, రీజియన్ కార్యదర్శి కన్నా శ్రీనివాస్, క్లబ్ సభ్యులు లగిశెట్టి కిశోర్, వై.రాము, నాగరాజు, ఎం.వెంకటేశ్వర్లు, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ స్పోర్ట్స్ మీట్ కు సర్వం సిద్ధం నడిగూడెం చేరుకున్న విద్యార్థులు

*నడిగూడెం, నవంబర్ 10, ప్రభాతవార్త.*

నడిగూడెం లో పదవ జోనల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు. ఈ నెల 11 నుండి 14 వరకు జోనల్ మీట్ నిర్వహించనున్నారు. సూర్యాపేట, నల్లగొండ, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లా నుండి 9 పాఠశాలల విద్యార్థులు 765 మంది వివిధ క్రీడల్లో పాల్గొంటున్నారు. ఈ మేరకు ఆట స్థలాన్ని సిద్ధం చేశారు.. ట్రాకు ఆకర్షణీయంగా అలంకరించారు. గోడలపై క్రీడాకారుల చిత్రాలను డ్రాయింగ్ చేశారు. ఆలేరు, వలిగొండ, జఫర్గడ్, తుంగతుర్తి, పాలకుర్తి, అడ్డగూడూరు, నర్మెట్ట తదితర పాఠశాలల నుండి విద్యార్థులు ఆదివారం నడిగూడెం చేరుకున్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాటు చేశారు. నేడు స్పోర్ట్స్ మీట్ ప్రారంభానికి సర్వం సిద్ధం చేసినట్లు ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి తెలిపారు.



## గ్రంథాలయ చైర్మన్ ను సన్మానించిన నాయకులు

*నడిగూడెం, నవంబర్ 10, ప్రభాతవార్త.*

సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైన కోదాడ మున్సిపాలిటీ



పరిధిలోని కోమరబండ కు చెందిన వంగవీటి రామారావును నడిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి చిల్లంచర్ల సత్యనారాయణ, దున్న లింగయ్య పల్లపు శీను తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండపానికి విరాళం

*నడిగూడెం, నవంబర్ 10 , ప్రభాతవార్త.*

నడిగూడెంలో నిర్మిస్తున్న శ్రీ కోదండరామస్వామి ఆలయం



కళ్యాణమండపం నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళము అందజేశారు. నల్లగొండకు చెందిన భవిరి శెట్టి వెంకటేశ్వర్లు దంపతులు 10,116 రూపాయలు, నడిగూడెం గ్రామానికి చెందిన ఎలక శ్రీనివాసరెడ్డి, సత్యవతి దంపతులు 10,116 రూపాయలు ఆదివారంవిరాళంగా అందజేసినట్లు దేవాలయ కమిటీ సభ్యులు వెంకటరత్నం, కొండ వెంకట సత్యనారాయణ, సూర్యప్రకాశరావు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.

## ఆకాశ దీపోత్సవం

*నడిగూడెం, నవంబర్ 10, ప్రభాతవార్త.*

కార్తీక మాసం సందర్భంగా స్థానిక శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి ఆకాశ దీపోత్సవం కార్యక్రమం అత్యంత ఘనంగా భక్త శ్రద్ధలతో నిర్వహించారు. దీపాలను వెలిగించుకొని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. సిరిపురం, రత్నవరం, వేణుగోపాలపురం శ్రీ కోదండరామ స్వామి ఆలయాల్లో ఆకాశ దీపోత్సవం ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## ఇంటింటిసర్వే కి సహకరించాలి

*మునగాల నవంబర్ 10 ప్రభాతవార్త*

ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని తాసిల్దార్ ఆంజనేయులు కోరారు.మండల పరిధిలోని నారాయణ గూడెం కృష్ణానగర్ బర్కత్ గూడెం గ్రామాల్లో ఇంటింటి సర్వేను ఆదివారం ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్రంగా



నమోదులో భాగంగా ఇంటింటి సర్వే చేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో ప్రతి ఇంటికి ఈ సర్వే సిబ్బంది వస్తున్నట్లు వారికి ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా వివరాలు తెలిపి నమోదు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలు సహకరించినప్పుడే సర్వే త్వరితగతిన పూర్తవుతుందన్నారు. అన్ని విధాల సర్వేలో కుటుంబ వివరాలు నమోదు చేయాలని సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామారావు సూపర్వైజర్లు వసంత శైలజ సత్యనారాయణ నాగరాజు రజిత శ్వేత తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం

*కోదాడ నవంబర్ 10 ప్రభాతవార్త :*

కోదాడ పట్టణంలో ఆదివారం నుండి 2025 జనవరి 10వ తేదీ వరకు అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు, వివిధ మాలలు ధరించిన అందరు స్వాములకు నిత్యాన్నదానము తమ సొంత ఖర్చులతో హుజూర్నగర్ రోడ్డు లోని గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలములో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు ప్రకటనలో తెలిపారు. గత 11 సంవత్సరాలుగా మాలాధారణ ధరించిన అందరు స్వాములకు నిత్యాన్నదానము తమ సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కోదాడ పరిసర ప్రాంత స్వాములందరిని ఇట్టి నిత్య అన్నదాన కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.


## ఓటర్ నమోదు కేంద్రాలను పరిశీలించిన తాసిల్దార్

*మునగాల నవంబర్ 10 ప్రభాతవార్త*

మండలంలోని నారాయణగూడెం కృష్ణానగర్ తాడువాయి బరకత్ గూడెం గ్రామాల్లో ఓటర్ నమోదు కేంద్రాలని తాసిల్దార్ ఆంజనేయులు ఆదివారం పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. నూతన ఓటరు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఓటర్ సద్వినియోగం చేసుకునే కార్యక్రమం చేపట్టి నట్లు చెప్పారు. కొత్త ఓటర్ లిస్ట్ తో పాటు ఓటర్ నమోదు చేసుకునే విధానాలతో పోలింగ్ బూత్ కేంద్రాల వద్ద ప్రత్యేక అవగాహనతో ఇబ్బంది ఏర్పాటు చేసినట్లు చెప్పారు . ఆయన వెంట ఆర్ఐ రామారావు తదితరులు పాల్గొన్నారు



## కోదాడ



వార్త

## ప్రతిభ చూపితే ఉద్యోగ అవకాశాలు

*కోదాడ నవంబర్ 10 ప్రభాతవార్త*

విద్యార్థులు కష్టపడి చదివి ప్రతిభ చూపితే తప్పనిసరిగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం స్థానిక గ్రంథాలయంలో చదువుకుంటూ ఉద్యోగాలు సాధించిన పలువురిని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమ్మతో కలిసి ఆయన సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగాలు



సాధించిన విద్యార్థులు మెరుగైన సమాజం నిర్మాణ కోసం తమ వంతు కృషి చేయడంతో పాటు పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలను చేరదీసి వారికి అండగా నిలవాలన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు నిరుత్సాహానికి గురికాకుండా వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. గ్రంథాలయంలో విద్యార్థులు చదువుకునేందుకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. కష్టపడి చదివి తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమ్మ, పిల్లుట్ల శ్రీనివాస్,షేక్ రహీం, లలితా దేవి, మంగమ్మ,రమేష్, నాగమ్మ, పట్నీ, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్నదానం

*మునగాల నవంబర్ 10 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని స్థానిక అయ్యప్ప దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తడకమళ్ళ. శ్రీను గురుస్వామి తెలిపారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష మాలాధారణ ఉన్న అయ్యప్పలకు 41 రోజులపాటు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహి



స్తున్నరు చెప్పారు. దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి నట్లు చెప్పారు దాతలు అర్వపల్లి. రమేష్ యార్లగడ్డ బిక్షం తంగేళ్ల వెంకన్న కరివిరాల అయ్యగారు సహకారంతో ఆదివారం అన్నదానం చేపట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు దాతలు పాల్గొన్నారు

## ఘనంగా కేఎల్ఆర్ జన్మది వేడుకలు

*పెద్దవూర, నవంబర్ 10 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పబ్బు యాదగిరి ఆధ్వర్యంలో మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి, మురళి యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వూరె వెంకన్న, మిట్టపల్లి కిరణ్ కుమార్, కోట లక్ష్మయ్య, కాటేపల్లి వెంకటయ్య, అంజి, నడ్డి ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, పద్మారెడ్డి, కోట అంజి, నడ్డి లక్ష్మయ్య, సతీష్, సీహెచ్.వెంకటయ్య, రంజాన్, రవి, ఎస్ లక్ష్మయ్య, సైదులు, సతీష్, శేఖర్, వెంకటేశ్వర్లు, అక్బర్, నాగరాజు పాల్గొన్నారు.



# నల్లగొండ వార్త

## సమాచార హక్కు మానవ హక్కు లా సమితి హిల్ కాలనీ కార్యాలయం ప్రారంభం

*ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 10*

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ నాలుగవ వార్డు లో సమాచార హక్కు మానవ హక్కు లా సమితి కార్యాలయం ప్రారంభించిన వ్యవస్థాపక అధ్యక్షులు కన్నెకంటి క్రాంతి కుమార్, జ్యోతి ప్రజ్వలన చేసిన అడ్వకేట్ మాయకోటి వినోద్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహమ్మద్ నజీర్ పాష, అనంతరం జరిగిన కార్యక్రమంలో కన్నెకంటి క్రాంతికుమార్ మాట్లాడుతూప్రజాహితం కోసం ఉచిత సేవ /సలహా/ సూచనల సహాయ నిర్వహణ కార్యక్రమాలు తమ సంస్థ ద్వారా నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్నట్లుగా తెలిపారు ,ప్రజలకు చట్టాలపై అవగాహన మరియు చట్టపరమైన సలహాలు సూచనలు ఇవ్వటానికి గాను హిల్ కాలనీలో తమ సంస్థ బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు, రాష్ట్ర ట్రెజరర్ గొట్టిముక్కల శివ శంకరాచారి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా ప్రజలకు కల్పించిన హక్కులను వారికి తెలియజేయడమే లక్ష్యంగా తమ సభ్యులు పనిచేస్తారని, విద్యార్థులకు హక్కులు చట్టాలపై అవగాహన కార్యక్రమం త్వరలోనే నిర్వహిస్తామని తెలిపారు, ప్రతి ఒక్కరికి తమకు ఉన్న హక్కులపై అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు ,ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కన్నెకంటి క్రాంతికుమార్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ నజీర్ భాష, జాయింట్ సెక్రటరీ దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ట్రెజరర్ గొట్టిముక్కల శివశంకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొమ్ము రాందాస్, మెగావత్ చత్రు నాయక్, అడ్వకేట్ మాయ కోటి వినోద్, కమిటీ మెంబర్లు విజయ్, బద్రి ,ఏ శ్రీనివాస్, బాలకాశి, చంద్రశేఖర చారి, శ్రీనాథ్, గణేష్, తంగరాజు పాల్గొన్నారు.



# అందరూ కుటుంబ సర్వేకు సహకరించాలి....

## అదనపు కలెక్టర్ శ్రీనివాస్...

*ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 10*

నందికొండ మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నా కుటుంబ సర్వే (సామాజిక ,ఆర్థిక , విద్య , ఉపాధి , రాజకీయ మరియు కుల సర్వే ) ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా ఆదివారం నాడు హిల్ కాలనీ ఆరో వార్డులో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్. కుటుంబ సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్ సర్వే ఫార్మేట్ ఎలా నింపుతున్నారని అడిగి తెలుసుకున్నారు. సర్వేలో అభ్యంతరాలు ఏమైనా ఉంటే సూపర్వైజర్ ని అడిగి సవరణలు చేయాలని , అదేవిధంగా ఇంటి యజమానులకు సర్వే చేసే ఏన్యూమరేటర్లకు అన్ని కుటుంబ వివరాలు తెలిపి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర తాసిల్దార్ పావనీ సరోజ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , సూపర్వైజర్ అర్చన వార్డ్ ఆఫీసర్ సంధ్య మున్సిపల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు

*కొండమల్లేపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త :*

బాధలో ఉన్నప్పుడు మేమున్నామంటూ ముందుకు వచ్చేవారే అసలైన స్నేహితులు అంటారు పెద్దలు.అదే క్రమంలో మండలంలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన పంగ శ్రీను అనే యువకుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అతనితో పాటు 2003లో పదో తరగతి కలిసి చదువుకున్న స్నేహితులు ఆదివారం గుమ్మడవెల్లి గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులకు రూ.75 వేలు నగదు అందజేశారు. శ్రీక్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు, పంగ యాదయ్య, ఆరిఫ్, మధు, శివ, హిమాకర్, యుగేందర్రెడ్డి, అంజి తదితరులున్నారు.



## సాయి మందిరంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

*హాలియా, ప్రభాత వార్త నవంబర్ 10*

నల్గొండ జిల్లా హాలియా పట్టణంలోని శిరిడి సాయి మందిరంలో ఆదివారం 19వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మనోజ్ పాండే ఆధ్వర్యంలో బాబాకు 108 కళశాలతో అభిషేకాలు, కాగడ హారతి, సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణ పూజలు, స్వామివారి పల్లకి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తేలపోలు శేఖర్, కార్యదర్శి బానోతు సక్రనాయక్, కోశాధికారి మిట్టపల్లి శివకుమార్, ఆలయ ధర్మకర్త మిట్టపల్లి సుబ్బారావు, రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి, వెంపటి శ్రీను, ఉరే వేణు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో లక్ష పుష్పార్చన..అన్నదానం

*నార్కట్పల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త*

కార్తీకమాసం ఆరంభం నుండి ప్రతి నిత్యం ఉదయం సాయంత్రం స్థానిక బస్టాండ్ వెనుక గల శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అభిషేకములు, అర్చనలు ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ కళ్యాణి, చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్ పద్మల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో స్వామి అమ్మవార్లకు లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.అనంతరం భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ధర్మకర్తలు చొల్లేటి శ్రీనివాసాచారి దంపతులు, జెరిపోతుల పద్మ, తెల్జూరి సత్తమ్మ, పసునూరి వాసవి దయాకర్, యాద వెంకన్న సునీత, వేముల మాధవి లక్ష్మి, అరుణ, రమ్య, దూదిమెట్ల స్రవంతి, పద్మ, మేడబోయిన మంగ, సుజాత, జెరిపోతుల నాగ, భరత్ తదితర భక్తులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్న పట్టణ ప్రజలు

*కొండమల్లేపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త :*

దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామానికి చెందిన తిప్పర్తి కౌసల్య (80) అనే వృద్ధురాలు సుమారు 30 ఏళ్ల క్రితం భర్త చనిపోవడంతో కొండమల్లేపల్లి పట్టణానికి వచ్చి నివాసం ఉంటుంది.ఆమెకు సంతానం లేకపోవడంతో ఒక్కతే స్థానిక వినాయక నగర్ లో నివాసముంటూ నిత్యం దైవకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేది.ఈ క్రమంలో ఆమె శనివారం అనారోగ్యంతో మృతి చెందింది.అంత్యక్రియల చేయటానికి తనవారంటూ ఎవరూ రాకపోవడంతో కాలనీవాసులతో పాటు శ్రీమన్నారాయణ భక్తులు దగ్గరుండి శనివారం రాత్రి అంత్యక్రియలు నిర్వహించారు.

## రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రజలు సుభిక్షం

### టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్నా కైలాష్ నేత

*నల్గొండ నవంబర్ 10 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని 6 గ్యారెంటీ పథకాలు నిరుపేద వర్గాల అభ్యున్నతికి తోడ్పడుతున్నాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత అన్నారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల చేతిలో చావు దెబ్బ తిన్న బిఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని ఓటమిని జీర్ణించుకోలేక వారు సీఎం రేవంత్ రెడ్డి ,జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై అవాక్కులు చేవాక్కులు మాట్లాడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. అనేక సంవత్సరాలుగా మూసి మురికితో నల్గొండ జిల్లా ప్రజలునాశనం అవుతుంటే శుద్ధి చేసి ప్రజలకు తాగునీరు,సాగునీరు అందిస్తామన్న సీఎం రేవంత్ సంకల్పాన్ని పార్టీలకు అతీతంగా మద్దతు తెలపాలన్నారు. 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో ఉమ్మడి నల్గొండకు చేసిన మేలు ఏమిటని ప్రశ్నించారు. ఎస్ఎల్బిసి, నక్కలగండి, డిండి, ఉదయసముద్రం, బ్రాహ్మణవెల్లంల, చర్లగూడెం, కిష్టరాంపల్లి ,ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువలు ఎందుకు పూర్తి చేయలేదని 90 శాతం పనులు పూర్తిచేసిన ఘనత కాంగ్రెస్ , మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆయన గుర్తు చేశారు. 7.5 లక్షల కోట్ల అప్పు చేసిన బిఆర్ఎస్ జిల్లాకు ఎన్ని కోట్లు కేటాయించారు. బిఆర్ఎస్ లో కేసీఆర్ కుటుంబం దోచుకున్నారని అలాంటి రాబందుల పాలన నుండి ప్రజలకు విముక్తి కల్పించి సంక్షేమపాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీఎం, మంత్రులపై జిల్లా బిఆర్ఎస్ నేతలు విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. దొరల గడిల పాలన అంతం చేసి ప్రజాస్వామ్య పాలన అందిస్తున్న సీఎం రేవంత్ బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీల పక్షపాతి అని ఆయన అన్నారు. కెసిఆర్ ,కేటీఆర్ మోకాళ్ళ యాత్ర చేసిన కానీ తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలో రావడం కల్ల అని ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేసిన దేశంలోనే చరిత్ర సృష్టించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని ఆయన కొనియాడారు రైతుల చేనేత , నిరుద్యోగులు ,మహిళలు బలహీన వర్గాల ప్రజల దీవెనలతో తెలంగాణలో మరోసారి సిఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మరోసారి అధికారములోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో ప్రసాద్ గౌడ్, నాగార్జున, సాయితేజ చారి,శరత్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



## చండూరు మండల,పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలు

**చండూరు,10నవంబర్,(ప్రభాతవార్త):** నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చండూరు పట్టణ,మండల మహాసభ ఎన్నికలు ఆదివారం



నిర్వహించారు.ఎన్నికల్లో మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా తడకమళ్ల శ్రీధర్,పట్టణ అధ్యక్షుడిగా తాడిశెట్టి సంతోష్‌ను ఏకగ్రీవంగా ఆర్యవైశ్య సోదర సోదరీమణులు ఎన్నుకున్నారు.అనంతరం ఎన్నికైనవారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తోడ్పడుతూ,పేద ఆర్యవైశ్యులకు అండగా ఉంటూ ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు తీసుకుని ముందుకు పోతామని తెలిపారు.తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మండల కార్యదర్శిగా తాడిశెట్టి వెంకన్న, కోశాధికారిగా దాచేపల్లి సంపత్,పట్టణ కార్యదర్శిగా వాస రాంబాబు,కోశాధికారిగా సోమారపు చంద్రుడుని నియమించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీహెచ్ఎస్‌లో మధ్యాహ్న భోజన ఏజెన్సీని నియమించాలి

**చండూరు,10నవంబర్,(ప్రభాతవార్త):** చండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



మధ్యాహ్న భోజన ఏజెన్సీ ని వెంటనే నియమించి పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిపిఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన చండూరులో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలనుండి హైస్కూల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీలు లేక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడవలసివస్తుందని అన్నారు.తక్షణమే శ్రీమెన్ కమిటీద్వారా పర్మినెంట్ మధ్యాహ్న భోజన ఏజెన్సీని నియమించి పాఠశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన సరిపడా భోజనం అందించేవిధంగా చూడాలని అన్నారు.లేనిఎడల పాఠశాల విద్యార్థులతో కలిసి డిఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## జాతీయస్థాయి కబడ్డీ క్రీడలకు కుర్మేడు విద్యార్థులు

**చింతపల్లి,10నవంబర్,(ప్రభాతవార్త):** 68వ ఎస్‌జిఎఫ్ అండర్ 17,అండర్ 14 బాలబాలికల విభాగాలలో మండల స్థాయినుండి డివిజన్,జిల్లా,జోనల్,రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు రాష్ట్ర టోర్నమెంట్‌లో మొదటి బహుమతి సాధించింది.ఇంతటి విజయానికి కీలక పాత్రవహించి జాతీయ స్థాయి క్రీడలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుర్మేడు విద్యార్థులు జి.కార్తీక్ ,ఎస్.మనీషా, వి.దేవిశ్రీ, ,ఐ.చందనలు ఎంపిక య్యారు.ఈ విద్యార్థులకు



జిల్లా విద్యాధికారి భిక్షపతి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,గ్రామ పెద్దలు శుభాకాంక్షలు తెలియజేసి ,జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఏఐటియుసి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**చండూరు రూరల్,10నవంబర్,(ప్రభాతవార్త):** కార్మికుల హక్కులకోసం నిరంతరం పోరాడే ఏఐటియుసి నల్లగొండ జిల్లా శిక్షణ తరగతులు ఈ నెల 11వ తేదీన మిర్యాలగూడలోని కరీం ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ,శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని



మండల అధ్యక్షుడు దోటి వెంకన్న తెలిపారు.ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ దేశంలో ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని ,కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం సమరశీల పోరాటాలను నడుపుతుందని అన్నారు.ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం సమూలంగా మార్చివేస్తు పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా మారుస్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ,ఔట్‌సోర్సింగ్ వ్యవస్థరద్దు కోసం,కనీస వేతనాలు,హక్కులు,ఉద్యోగ భద్రత కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కార్మిక చట్టాలపై ,రాజకీయ పరిస్థితులపై అవగాహన పెంపొందించడంకోసం ఈ నెల 11వ తేదీన నిర్వహించే కార్యక్రమంలో కార్మికులు పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నేటినుంచి పత్తి కొనుగోళ్లు నిరవధికంగా నిలిపివేత

### ..తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని రవీందర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి కక్కిరేని రమేష్

**మర్రిగూడ,10నవంబర్,(ప్రభాతవార్త):** సిసిఐ ,ప్రైవేట్ పత్తి కొనుగోళ్లు నేటినుండి నిరవధికంగా నిలిపివేస్తున్నట్లు తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని రవీందర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి కక్కిరేని రమేష్‌లు తెలిపారు.ఆదివారం హైదరాబాద్‌లోని నాగోల్‌లో జిన్నింగ్ మిల్స్ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కంచర్ల కృష్ణారెడ్డి స్వగృహంలో సమావేశం నిర్వహించారు.ఈ



సందర్భంగా వారు మాట్లా డుతూ సిసిఐవారు మిల్లులను ఎల్ 1,ఎల్2, ఎల్ 3 పేరుతో కఠిన నిబంధనలతో రైతులను పత్తి ఖరీదులో ఇబ్బందులు పెడుతున్నారని,ఈ కా ణంచేత సోమవారంనుండి పత్తి కొనుగోళ్ల నిరవధికంగా నిలివేయడం జరుగు తుందని,కాటన్ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్ యజమానులు సహ కరించాలని కోరారు.జిన్నింగ్ మిల్లుబందుకు జిల్లా అధ్యక్షులు కంచర్ల కృష్ణారెడ్డి పూర్తి మద్దతు ప్రకటించారని,ఆయన ఆదేశాలమేరకు మర్రిగూడ మండలం యరుగండ్లపల్లి,సరంపేట గ్రామాల మిల్లుల యజమానులు నిరవధికంగా బంధు ప్రకటించినట్లు తెలిపారు.

## టిఆర్‌జిఎస్ ఆవిర్భావ సభకు బయలుదేరిన గిరిజన నాయకులు

**తిరుమలగిరి(సాగర్),10నవంబర్,(ప్రభాతవార్త):** హైద్రాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగే తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఆవిర్భావ సభకు నాగార్జునసాగర్ నియోజకవర్గ గిరిజన సంఘం నాయకులు బయలు దేరారు.ఈ సందర్భంగా ఆరు మాట్లాడుతూ గిరిజన హక్కులకు ,సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడుకొనడంకోసం టిఆర్‌జిఎస్ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కొర్ర శంకర్‌నాయక్,మేరావత్ ముని నాయక్,రమావత్ నరేష్ నాయక్, రమావత్ నరేష్ నాయక్,పాల్తీ సురేష్,మేగావత్ భాస్కం నాయక్,రమావత్ లాలునాయక్, రమేష్ నాయక్ రమావత్,తదితరులు ఉన్నారు.






## ఇండ్ల స్థలం కొని పంపిణీ మరచిన పాలకులు

### ...20 సంవత్సరాలుగా ఇళ్ల స్థలాలకోసం ఎదురు చూస్తున్న నిరుపేదలు

**తిరుమలగిరి(సాగర్),10నవంబర్,(ప్రభాతవార్త):** నిరుపేదలకు ఇండ్ల స్థలాల కొరకు భూమిని కొనుగోలు చేసి పాలకులు పంచడం మరిచారని సిపి(ఐ)ఎం మండల సీనియర్ నాయకులు




వేములకొండ పుల్లయ్య ,సిఐటియు మండల కార్యదర్శి షేక్ చాంద్‌పాషాలు అన్నారు.ఆదివారం సిపి(ఐ)ఎం మండలశాఖ ఆధ్వర్యంలో రాజవరం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు గత 20 సంవత్సరాల క్రితం ఇల్లులేని నిరుపేదల కోసం రాజవరం గ్రామంలో సుమారు 4ఎకరాల భూమిని కొనుగోలు చేసిన ఇంతవరకు పంపిణీ చేయలేదన్నారు.ఈ ఇళ్ల స్థలాల పంపిణీ కోసం ఇండ్లులేని నిరుపేదలు ఎదురు చూడటం బాధాకరమని అన్నారు.ఇకనైనా పాలకులు నిరుపేదలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలని,అలాగే రుణమాఫీ కాని రైతులకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి బుర్రి సైదయ్య,కటకం బ్రహ్మయ్య, బుర్రి మధు,కొండలు,బొడ్డు సోమయ్య,పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి జన్మదిన వేడుకలు

**పెద్దవూర, నవంబర్ 10 (ప్రభాతవార్త):** నిరంతరం మండలాభివృద్ధికి కృషి చేస్తున్న వ్యక్తి మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం చలకుర్తి గ్రామంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత వెంకట్ రెడ్డి, బైకాని లక్ష్మయ్య యాదవ్, ఈర్ల రామకృష్ణ, ముద్దిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, తుమ్మలపల్లి సుధాకర్ రెడ్డి, కొట్టె గోవింద్ యాదవ్, సల్ల హనుమంత్ రెడ్డి, గోదల యాదగిరి రెడ్డి, పగడాల నాగరాజు, కోట నాగిరెడ్డి, తుమ్మలపల్లి రంగారెడ్డి, ఉంగరాల శ్రీనివాస్, మాసిన సైదిరెడి , గగ్గనపల్లి సత్యనారాయణ రెడ్డి, జానిరెడ్డి, నాగార్జున, రమేష్ నాయక్, బండ శ్రీధర్ రెడ్డి, మాసిన కరుణాకర్ రెడ్డి, రవి, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డీవైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

*చిట్యాల రూరల్, నవంబర్ 10, ప్రభాతవార్త :*

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చిట్యాల మండలంలోని వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాల్లో శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆ




సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్ స్థానిక నాయకులతో కలిసి భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించి, జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలోనే ఎక్కువ సభ్యత్వాలు కలిగి అత్యంత పెద్ద యువజన సంఘంగా డీవైఎఫ్ఐ ఉందన్నారు. దేశంలో యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై డీవైఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. దేశంలో అధిక శాతం ఉన్న యువతను పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. తక్షణమే ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి వడ్డగాని మహేష్, నాయకులు మెట్టు నర్సింహా, మెట్టు పరమేష్, దేశబోయిన నర్సింహా, ఆడెపు రమేష్, గడ్డం నర్సిరెడ్డి, అరూరి నర్సింహా, ఏరుకొండ బసవయ్య, బాతరాజు గోపాల్, కూరాకుల బాలు, గోలి సాయికిరణ్, మెట్టు వెంకటేష్, ప్రమోద్, మహేష్ సతీష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోవాలి

### చిట్యాల ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం

*చిట్యాల రూరల్, నవంబర్ 10, ప్రభాతవార్త :*

పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో రూ.755 చెల్లిస్తే ఏడాది వరకు రూ.15లక్షల ప్రమాద బీమా కల్పిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం



చేసుకోవాలని ఏఎంసీ మాజీ చైర్మన్, పెద్దకాపర్తి గ్రామ ముత్యాలమ్మ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు కాటం వెంకటేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో పోస్టాఫీసు ఆధ్వర్యంలో ప్రమాద బీమాపై అవగాహనతో పాటు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన శ్రీముత్యాలమ్మ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు పోస్టల్ ప్రమాద బీమా పథకంలో చేరిన వంద మందికి ఆయన బీమా కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గంట్ల రవీందర్ రెడ్డి, జక్కలి మల్లేష్, తోటకూరి బాలమల్లు, అంతటి నర్సింహా గౌడ్, పోస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముఖేష్ కు ఆర్థిక సాయం అందజేత

*చిట్యాల రూరల్, నవంబర్ 10, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన బెల్లపు ముఖేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న స్థానిక శివాజీ ఫౌండేషన్ సభ్యులు ముఖేష్ వైద్య ఖర్చుల నిమిత్తం ఫౌండేషన్ ద్వారా రూ. 5వేల నగదును అందించి ఔదార్యం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ ఫౌండేషన్ అధ్యక్షుడు సిరిపంగి నరేష్, సభ్యులు దామనూరి కృష్ణ, మేడబోయిన మల్లికార్జున్, రాచమల్ల రాము, సిరిపంగి యెట్టయ్య, సిరిపంగి హరిక్రిష్ణ, పాలాల ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



## చిరుమర్తి లింగయ్య నకిరేకల్‌లో ప్రెస్‌మీట్ పెట్టాలి

*కేతేపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త:*

చిరుమర్తి లింగయ్య ప్రెస్‌మీట్ నల్లగొండలో పెట్టడం కాదు దమ్ము ధైర్యం ఉంటేనకిరేకల్ నియోజకవర్గంలో పెట్టి నువ్వు చేసిన అభివృద్ధి ఏందో మేము 11 నెలల్లోనే మేము చేసిన అభివృద్ధి చూపిస్తారా మా మహిళా సోదరీమణులకు కోసం ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటింకి కరెంట్



ఫ్రీగా ఇచ్చాం, రుణమాఫీ రూ.2లక్షలు రుణమాఫీ చేసినను ఆరోగ్యశ్రీలో 10లక్షలు యాడ్ చేశాం బిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసింది. ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం మా సీఎం జన్మదిన వేడుకలు మా నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ తీర్చడానికి వస్తే విమర్శిస్తే నువ్వు నకిరేకల్ ప్రజల బాధలు కష్టాలు పట్టించుకున్నావా అన్నారు. ఎంపిటిసి చేసి జెడ్పిటిసి చేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని విమర్శిస్తావా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపసాటి శ్రీనివాస్‌యాదవ్, మాజీ జెడ్పిటిసి జటంగి వెంకనర్సయ్య యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, కేతేపల్లి గ్రామశాఖ అధ్యక్షులు భయ ముత్తయ్య పాల్గొన్నారు.

## నకిరేకల్ జోనల్ శాఖ నూతన కార్యాలయ భవన ప్రారంభోత్సవం

*నకిరేకల్ ప్రభుత్వ వార్త నవంబర్ 10*

డిటిఎఫ్ నకిరేకల్ జోనల్ శాఖ నూతన కార్యాలయ భవనాన్ని



ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, మున్సిపాలిటీ వైచెర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, దీగినీ రాష్ట్ర, జిల్లా నాయకులు, స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు

*నకిరేకల్ ప్రభాత వార్త నవంబర్ 10*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు నందు పెండెం పాండు గారు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు, కావున వారి కుటుంబ సభ్యులకు శాసన సభ్యులు వేముల వీరేశం గారు అందజేసిన ఆర్థిక సహాయాన్ని మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితశ్రీనివాస్.. గారు వారి కుటుంభ సభ్యులకి అందింజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ యాసారపు లక్ష్మివెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది.




## బియ్యం అందచేత

*చిట్యాల, నవంబర్ 10, ప్రభాతవార్త*



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని రెండోవాటికి చెందిన దండిగ నరసింహ ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో కుడి చేతిని తీసివేయడం జరిగింది. కుటుంబ పరిస్థితి తెలుసుకున్న బి ఆర్ ఎస్ నాయకుడు కోనేటి ఎల్లయ్య 50 కిలోల బియ్యాన్ని నరసింహ కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఆగు అశోక్, ఇరగదిండ్ల గణేష్, మేకల బిక్షం, ఉంద్రాతి రాజు, బెక్కంటి నరేష్ ప్రసాద్ లు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి అండర్ 17 బాలికల హాకి పోటీలకు ఎంపికైన ఆశ్విత

*చిట్యాల, నవంబర్ 10, ప్రభాతవార్త*

రాష్ట్రస్థాయి అండర్ 17 హాకీ పోటీలకు పిట్టల అశ్విత ఎన్నికయినది .



జిల్లా కేంద్రంలో మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన ఆటల పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి అశ్విత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనది. ఈ సందర్భంగా గ్రీన్ గ్రోవ్ పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి అశ్వితను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోల గోవర్ధన్, గంగాపురం రాము తదితులు ఉన్నారు.

## గుండేటి రాజుకు తెలంగాణ టాలెంట్ పురస్కారం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

తెలంగాణ టాలెంట్ ఇన్స్పిరేషన్ అవార్డ్స్ 2024,మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ గరవ్నమెంట్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో మైనార్టీస్ వెల్ఫేర్ డే సెలెబ్రేషన్స్ సందర్బంగా జగిత్యాల యునైటెడ్ సొసైటీ,మైక్రో అడ్వాన్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వారు వివిధ రంగాల్లో నిష్ణాతులైన సాహితీ వేత్తలు,ఉర్దూ సాహితీ వేత్తలు,కళాకారులకు అందజేస్తున్న పురస్కారాల్లో భాగంగా జగిత్యాలకు చెందిన కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజుకు జగిత్యాల ఎఆర్ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ తారిక్ అన్సారీ చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో నిర్వహకులు మహుముదు,ఖంజియా,ప్రముఖ సినీ గాయకులు ప్రణయ్ కుమార్,ప్రముఖ సినీ గాయకులు ప్రణయ్‌కుమార్,ప్రముఖ ఉర్దూ కవయిత్రి సాజిదా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.సాహితీ వేత్త వీరి అవార్డు పట్ల కవులు, కళాకారులు,సాహితీ వేత్తలు హర్షం వెలిబుచ్చారు.

# కార్తీక మాస ప్రత్యేకతతో యాదాద్రి కిక్కిరిసిపోయింది

..యాదగిరిగుట్ట నవంబర్ 10 ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో కార్తిక మాస ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి మొక్కలు చెల్లించుకోవడానికి భక్తులు ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి తండోపతండాలుగా తరలి వచ్చారు కార్తీకమాసం పురస్కరించుకొని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దర్శించుకున్న భక్తులు కొండపైన కార్తిక దీపారాధన వద్ద కార్తీకదీపం వెలిగించి కొండ కింద సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో స్వామివారి సత్యనారాయణ వ్రతాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా భక్తులతో యాదాద్రి కిక్కిరిసిపోయింది ఆలయ ప్రాంతాలు. క్యూలైన్లు. కళ్యాణ మండపం. సత్యనారాయణ స్వామి వ్రత మండపాలు. కళ్యాణ కట్ట. స్వామి వారి పుష్కరిణి. స్వామివారి ప్రసాదా విక్రశాల ఎటు



చూసినా భక్తులతో కొళహలంగా ఉండడంతో భక్తులు యాదాద్రి లక్ష్మీ నరసింహా స్వామి వారి ఆలయ అందాలను తిలకిస్తూ తన్మయత్వంతో తమ మొక్కులను నెరవేర్చుకుంటున్నారు..

# లైసెన్స్ లేకుండా ధాన్యం కొనుగోలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు

నేరేడుచర్ల,నవంబర్10(ప్రభాతవార్త)..



సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా లైసెన్స్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్న దళారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళారులు మొత్తం సిండికేట్ గా మారి రోజుకొక ధర నిర్ణయిస్తూ రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా దళారుల హవా నడుస్తుందని, ఇప్పటికైన అధికారులు చొరవ తీసుకోని లైసెన్స్ లేకుండా దాన్యం కొనుగోలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యంకు 48 గంటల్లో వారి బ్యాంక్ ఖాతాల్లో డబ్బు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సీపీ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాస రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఉన్నారు

# విచ్ఛిన్నకర, మోసపూరిత పార్టీలు రాజ్య మేలుతున్నాయి

### మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 10



,దేశంలో విచ్ఛిన్నకర, మోసపూరిత పార్టీలు రాజ్యమేలే పరిస్థితులు ఉన్నాయని సిపిఎం మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సిపిఎం పట్టణ పార్టీ 19వ మహాసభలో పాల్గొని మాట్లాడుతూ స్వార్ధ పాలకులు మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి, అధికారం లోకి వస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము విష సంస్కృతి మత విద్వేషాలను రెచ్చగొట్టి బడా కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెడుతూ దోచుకుంటుందన్నారు.కమ్యూనిస్టు పార్టీగా మనం పాలకుల విధానాలను ఎండగడుతూ ప్రక్షాళన చేయాలి అన్నారు. ప్రజలను చైతన్యవంతం చేస్తూ పాలకుల ప్రజా వ్యతిరేక పోరాట నిర్వహించాలన్నారు. నేడు ప్రపంచంలోని అనేక దేశాలు కమ్యూనిజం మార్క్సిజం వైపు అడుగులేస్తున్నాయన్నారు. ఎర్రజెండా రాజ్యాలలో పేదలు, కార్మికులు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. దేశంలో మోడీ 11 ఏళ్ళ పాలనలో పేదలకు అప్పుల మీద అప్పులు వేస్తున్నారని, రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ, రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లో రాక ముందు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని. అమలు చేసే వరకు సిపిఎం పార్టీ ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తెస్తుంది అన్నారు. ఈనెల 29న సూర్యాపేటలో పార్టీ జిల్లా మహాసభల సందర్భంగా బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సభకు వేలాదిగా కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు.పాండు, పారేపల్లి శేఖర్ రావు, జిల్లా కమిటీ సభ్యులు, పల్లె వెంకట్ రెడ్డి , కందగట్ల అనంత ప్రకాష్ ,దుగ్గి బ్రహ్మం, భూక్య పాండు నాయక్, రేపాకుల .మురళి, శీలం శ్రీను, తుమ్మ కొమ్మ యోన, నర్సింగ్ లింగమ్మ, చిన్నం వీరమల్లు , జక్కుల వెంకటేశ్వర్లు పోసనబోయిన హుస్సేన్, మాలత్ బాలు నాయక్, కందుల సుందర్ మురళి, ఇందిరాల త్రివేణి, ఇందిరాల లక్ష్మి, పాశం వెంకట్ నారాయణ, పిట్టల నాగేశ్వరరావు, రేపాక వెంకన్న, అభిమల్ల జనార్ధన్ రావు . వీరయ్య , వెంకన్న ,ఎల్క సోమయ్య గౌడ్, చింతకాయల పర్వతాలు, నక్కన పోయిన సాంబయ్య, పాశం వీరబాబు, మీసాల వీరబాబు, జంగాల పుల్లయ్య, ఎస్ కే జానీ మియా, గుండు సైదులు, తదితరులు పాల్గొన్నారు

# మండల సిపిఎం కార్యదర్శిగా ఎన్నికైన యాకూబ్

గరిడేపల్లి నవంబర్ 10 ప్రభాతవార్త :



గరిడేపల్లి మండల సిపిఐ(ఎం)పార్టీ కార్యదర్శిగా మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన షేక్ యాకూబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులు తుమ్మల సైదయ్య బొల్లిపల్లి శ్రీనివాస్ యానాల సోమయ్య దోసపాటి బిక్షం బోయిళ్ల అర్జున్ అంబటి బిక్షం ఎస్ కే వలి మీసాల మట్టయ్య పఠాన్ మై బెల్లి రావిరాల శ్రీనివాస్ మండవ సైదులు నందిపాటి మట్టయ్య వేమగాని వెంకటేశ్వర్లు యానాల సుశీల జుట్టుకొండ కలమ్మ దోసపాటి సుధాకర్ లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ప్రజా పోరాటం నిర్వహిస్తామని పేర్కొన్నారు

# డాంభికాలకు స్వస్తి చెప్పి ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలి

హుజూర్‌నగర్ రూరల్,నవంబర్10, ప్రభాతవార్త:



సీయం రేవంత్ రెడ్డి డాంభికాలకు స్వస్తి చెప్పి ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని హుజూర్‌నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని అమరవరంలో విలేకరులతో మాట్లాడారు. మూసీ ప్రక్షాళన పాదయాత్ర పేరుతో జన్మదిన వేడుకలు జరుపుకొని కోట్ల రూపాయల ప్రజాదనం దుర్వినియోగం చేశారని ఆరోపించారు . పాలన చేత కాక కేసీఆర్ ను దుర్భాశలాడుతున్నారని మూసికంటే ముందు రేవంత్ నోరు ను ప్రక్షాళన చేయాలన్నారు. ప్రగల్భాలు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని ..ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజా క్షేత్రంలో ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు

# సమగ్ర సర్వేను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

గరిడేపల్లి నవంబర్ 10 ప్రభాతవార్త



:మండల కేంద్రమైన గరిడేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 257 ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాన్ని, కుటుంబ సమగ్ర సర్వే ను ఆదివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. 9,10 తేదీలలో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపియన్ భాగంగా ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గరిడేపల్లిలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్యుమరేటర్స్ ప్రతి ఇంటిని సందర్శించి ఇంటి యజమానుల నుంచి సరైన సమాధానం రాబట్టాలని, ఎన్యుమరేటర్స్ కు ప్రజలు సహకరించాలని కోరారు. ఆయన వెంట ఏఎస్ఓ గోపి, డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి, ఆర్ ఐ జి రాంబాబు, జూనియర్ అసిస్టెంట్ శ్రీను, బిఎల్ ఓ నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

# రెండు బైకులు ఢీకొని ఇద్దరు మృతి ఒకరికి గాయాలు.

మఠంపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త.



బైకులు ఎదురెదురుగా ఢీకొని ఇద్దరు మృతిచెందగా ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని సాగర్ సిమెంట్ పరిశ్రమ సమీపంలో చోటు చేసుకుంది సంఘుట నకు సంబంధించి మఠంపల్లి ఎస్సై రామాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రఘునాథపాలెం గ్రామానికి చెందిన సంగుశ్రీనివాస్ వయసు 30 సంవత్సరాలు తన భార్యతో కలిసి రఘునాథపాలెం నుండి పెదవీడు వైపు వెళ్తుండగా పెదవీడు గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ వయసు 36 సంవత్సరాలు వ్యక్తిగత పనుల నిమిత్తం పెదవీడు నుండి మఠంపల్లికి వస్తుండగా సాగర్ సిమెంట్ పరిశ్రమ సమీపంలో ఇద్దరు బైకులు ఎదురు ఎదురుగా ఢీకొనడంతో శ్రీనివాస్, మస్తాన్ అక్కడికక్కడే మృతి చెందారు శ్రీనివాస్ భార్యకు గాయాలు కావడంతో వెంటనే 108 ద్వారా హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందడంతో పెదవీడు, రఘునాథపాలెం గ్రామాలలో విషాదఛాయలు అలుముకున్నాయి

# అయ్యప్ప నామస్మరణతో మహా పడిపూ

నేరేడుచర్లనవంబర్10( ప్రభాతవార్త)..



నేరేడు చర్ల లో ని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రముఖ వ్యాపా రావులపల్లి ప్రసాద్ అరుణ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ అయ్యప్పనామ స్మరణతో మార్మోగింది, గురు స్వాములు చిన్నపల్లి శ్రీను, చిట్యాల శీను, ఐల శీను, కొత్తూరు వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి ల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మంటపంపై అయ్యప్పను పూలమాలలతో విద్యుత్ దీపాలతో అలంకరించి సంప్రదాయ సిద్ధంగా భక్తిశ్రద్ధలతో మహా పడిపూజను నిర్వహించారు, వీరస్వామి బృందం ఆలపించిన అయ్యప్ప భక్తి కీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి, ఈ పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కొణతంసత్యనారాయణ రెడ్డి, జిల్లా మత్స్య సహకార సంఘం ప్రమోటర్ పేరబోయిన వీరయ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పూర్ణచంద్రారెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యడవెల్లి సత్యనారాయణ రెడ్డి, క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్, అల్లు శేఖర్, లక్ష్మారెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు వెంకటేశ్వరరావు, సుంకర ప్రదీప్తి, నిమ్మగడ్డ అన్నపూర్ణ పాల్గొన్నారు

# ఐఎన్‌టీయూసీ అధ్వర్యంలో ఎరగాని నాగన్న జన్మదిన వేడుకలు

మాడుగులపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త :



మండలంలోని విశాఖ ఇండస్ట్రీస్ కంపెనీ పర్మనెంట్ కాంట్రాక్ట్ వర్కర్స్ (ఐఎన్ టీయూసీ) యూనియన్ ఆధ్వర్యంలో ఎరగాని నాగన్న జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బట్టు రాధమ్మ,తోటి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలని రోడ్డెక్కిన రైతులు

మిర్యాలగూడ, నవంబర్ 10 ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ రైతులు రోడ్డెక్కి ధర్నాకు దిగిన సంఘటన మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ సమీపంలోని రైసుమిల్లుల వద్ద కోదాడ-జడ్చర్ల ప్రధాన రహదారిపై రైతులు ఆదివారం సాయంత్రం ధర్నా నిర్వహించారు. ధాన్యం కొనుగోలు చేయకుండా వ్యవహరిస్తున్న మిల్లర్ల తీరునునిరసిస్తూ రైతులు ధర్నా చేపట్టారు. వెంకటాద్రిపాలెంలోని రాత్రి సమయంలో భరణిరైస్‌మిల్లు వద్ద సుమారు 2గంటల పాటు రోడ్డుపై రాస్తారోకో చేశారు.ఈ సందర్భంగా వందలాది ట్రాక్టర్లు ధాన్యం కొనుగోలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సన్నరకంధాన్యం కొనుగోలు చేయకుండా మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ పి.లోకేష్ హుటాహుటినచేరుకొని రైస్‌మిల్లు యాజమాన్యంతో మాట్లాడి ధాన్యం కొనుగోలు చేయాలని సర్దిచెప్పడంతో రైతులు ధర్నా కార్యక్రమాన్ని విరమింపచేశారు. దీంతో రోడ్డుపై వాహనాలు యదావిధిగావెళ్లిపోయి.



# కార్మికుల హక్కుల కోసం పోరాటం

## -ఎఐటియూసి డివిజన్ కార్యదర్శి సయీద్

మిర్యాలగూడ, నవంబర్ 10 ప్రభాతవార్త

కార్మికుల హక్కుల కోసం నిరంతరం ఎఐటియూసి పోరాటం చేస్తుందని మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి సయీద్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆటో కార్మికులు ఎఐటియూసిలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు జరపాలని పిలుపునిచ్చారు.ఐక్యంగా ఉన్నప్పుడే హక్కులు సాధించబడుతాయన్నారు. కార్మికుల హక్కులను పాలక ప్రభుత్వాలు హరించి వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు బలమైన ఉద్యమాలు జరపాలన్నారు. అనంతరంనూతన ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులుగా వల్లపట్ల వెంకన్న, అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్‌కె రహీం, ఎస్‌కె జానీ, కోశాధికారి వల్లపు దాసు,టోని, ఉపాధ్యక్షులు ఉపేందర్, అన్వర్, కార్యవర్గ సభ్యులుగా యూసుఫ్, అజీజ్,అన్వర్, నసీర్‌పాషా, ఉపేందర్, కృష్ణ, కనకయ్య, శ్యాంసుందర్‌లు ఎన్నికయ్యారు.




# రాయల్ ఎన్‌ఫీల్డ్ రైడర్ మేనియా వేడుకలు

మిర్యాలగూడ, నవంబర్ 10 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణం హనుమాన్‌పేట ప్లైఓవర్ సమీపంలోని ప్రొరైడర్స్ (రాయల్‌ఎన్‌ఫీల్డ్) బైక్ సేల్స్ 100కు మించిజరగడంతో ఆదివారం ప్రొరైడర్స్ బ్రాంచి యాజమాన్యం మహమ్మద్ సలీంఅమీన్, అడుసుపల్లి తేజల ఆధ్వర్యంలో కస్టమర్లతో రైడర్ మేనియా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ ఆపరేషన్ హెడ్ సయ్యద్ ఫయాజ్, సేల్స్ మేనేజర్‌శివప్రసాద్, సర్వీస్ మేనేజర్ సంపత్‌లు మాట్లాడారు. మిర్యాలగూడలో సుమారు 7 నెలల క్రితం ప్రొ రైడర్స్ యాజమాన్యం రాయల్ ఎన్‌ఫీల్డ్‌బ్రాంచ్‌ను ప్రారంభించారన్నారు. కస్టమర్లకు అవసరమైన రుణ సదుపాయం, సర్వీస్‌ను సత్వరం అందిస్తుండడంతో ఈ బ్రాంచ్ నుండి 100 బైక్‌లకుమించి సేల్స్ అయ్యాయని చెప్పారు. సంస్థల ఆదేశాల మేరకు కస్టమర్లతో రైడర్ మేనియా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. చింతపల్లి క్రాస్ రోడ్డు అటునుంచి శెట్టిపాలెం వయా హనుమాన్‌పేట మీదుగా ప్రొ రైడర్స్ (రాయల్‌ఎన్‌ఫీల్డ్) బ్రాంచి వరకు రైడ్ చేసి వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.తమ బ్రాంచ్ ద్వారా వాహనాలను కొనుగోలు చేసిన కస్టమర్లు అందరికి అవసరమైన సహకారం..అన్ని వేళలా అందిస్తున్నట్లు చెప్పారు.సర్వీస్ విభాగంలో అనుభవజ్ఞులైన..మెకానిక్‌లు ఉండడంతో సర్వీస్‌లను వేగవంతంగా పూర్తి చేసి ఇన్‌టైంలో కస్టమర్లకు అందిస్తున్నట్లు చెప్పారు.



# ధాన్యం లోడుతో వెలుతున్న ట్రాక్టర్ను వెనుక నుంచి ఢీ కొట్టిన డీసీఎం

**. క్షణంలో తప్పిన పెను ప్రమాదం . ధాన్యం రోడ్డు పాలు బోరుమంటున్న రైతు . ప్రమాదంలో ఎవరికీ ఏమీ కాలేదు ఊపిరి పీల్చుకున్న ప్రజలు . పూర్తిగా పాడైన ట్రాక్టర్**

వేములపల్లి ప్రభాతవార్త నవంబర్ 10:

ధాన్యం ట్రాక్టర్ ని వెనుక నుంచి డీసీఎం ఢీ కొట్టిన సంఘటన మండల పరిధిలోని శెట్టిపాలెం గ్రామ శివారులో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తిప్పర్తి మండలం ఇండ్లూరు గ్రామానికి చెందిన జక్కలి మంగయ్య తన పొలంలో కోసినటువంటి వరి ధాన్యాన్ని మండల పరిధిలో గల మిల్లులలో విక్రయించడానికి తీసుకువస్తూ మిర్యాలగూడ మండలం ఏడు కోట్ల తండా వద్ద ఉన్న డివైడర్ నుండి యూటర్న్ తీసుకొని మహర్షి మిల్లు సమీపంలోకి రాగానే మిర్యాలగూడ వైపు నుండి నల్గొండకు వెళుతున్న డీసీఎం ధాన్యం లోడును వెనక నుండి బలంగా ఢీకొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం, గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. డీసీఎం ట్రాక్టర్ ను బలంగా ఢీకొట్టడంతో నార్కట్పల్లి అద్దంకి రహదారిపై అడ్డంగా పడిందని దీంతో ధాన్యం మొత్తం రోడ్డు పాలు అయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ట్రాక్టర్ రోడ్డుకు అడ్డంగా పడడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న హైవే పెట్రోలింగ్ సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్రేన్ సాయంతో ట్రాక్టర్ ను తీసి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.



## జిల్లా కార్యదర్శి నెల్లిఖండి సత్యం దేశంలో త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులదే సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లిఖండి సత్యం

వేములపల్లి ప్రభాతవార్త నవంబర్ 10:

దేశంలో త్యాగాల చరిత్ర కమ్యూనిస్టుల దేనని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లిఖండి సత్యం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్టల రాములు అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశం, రాష్ట్రంలో నిత్యం ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన కొట్లాడి త్యాగాలు చేసిన వారంతా కమ్యూనిస్టులేనని అన్నారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి డిసెంబర్ 26వ తేదీన 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని ఈ వంద సంవత్సరాల కాలంలో ఎంతోమంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగాలు సైతం చేసి నిత్యం ప్రజల గొంతుకై నిలబడ్డారని గుర్తు చేశారు. . ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రజలకు నెరవేర్చకపోతే సిపిఐ తరఫున ఉద్యమాలు జరుగుతాయని హెచ్చరించారు. సిపిఐ ఏర్పడి 100 సంవత్సరాలు కావస్తుండడంతో డిసెంబర్లో నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జరగబోయే మహాసభను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మండల పార్టీ కార్యదర్శి జిల్లా యాదగిరి, పార్టీ సీనియర్ నాయకులు వెన్నెల వెంకన్న, సల్ల వెంకన్న, పుట్టల కృష్ణ, కత్తుల బిక్షం, కమలహాసన్, సత్యం, ఆనందం, లింగయ్య, సైదమ్మ పాల్గొన్నారు




మిర్యాలగూడ వార్త

# ఇటుక ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు ఒకరు మృతి..ముగ్గురికి గాయాలు

మిర్యాలగూడ, నవంబర్ 10 ప్రభాతవార్త



దామరచర్ల మండలంలోని వాడపల్లి అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు సమీపంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డుప్రమాదంలో ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో మహిళా కూలీ పోలేపల్లి విమలమ్మ(42) అక్కడికక్కడేమృతి చెందగా, మరో ఇద్దరు కూలీలు పోలేపల్లి బంగారమ్మ, నందిపాటి ఎల్లమ్మ, ట్రాక్టర్ డ్రైవర్ అఖిల్‌లు గాయపడిన సంఘటన జరిగింది.పోలీసులు, బాధితుల కథనం మేరకు దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామానికి చెందిన పోలేపల్లి విమలమ్మ, బంగారమ్మ, ఎల్లమ్మలు ఇటుకబట్టీల వద్ద దిగుమతి కూలీలుగా పనిచేస్తుంటారని, ఆంధ్రప్రాంతానికి ఇటుకలు దిగుమతి చేసేందుకు ఆదివారం తెల్లవారుజామున అద్దంకి-నార్కట్‌పల్లిరహదారిపై ట్రాక్టర్‌పై వెళ్తుండగా, ఇండియా సిమెంట్స్ కాలనీ గేట్ సమీపంలో గుంటూరు వైపు వెళ్తున్న కావేరి ట్రావెల్స్‌కు చెందిన బస్సు ట్రాక్టర్‌ను వెనుకనుండి బలంగా ఢీకొట్టడంతో దానిపైనున్న కూలీలు కిందపడిపోవడంతో తలకు బలమైన గాయాలు తగిలి విమలమ్మ అక్కడిక్కక్కడే మృతిచెందగా, బంగారమ్మ, ఎల్లమ్మ, ట్రాక్టర్ డ్రైవర్ అఖిల్‌లు గాయాలపాలయ్యారు. స్థానికుల సమాచారం మేరకు హుటాహుటిన అక్కడికి చేరుకున్న వాడపల్లి పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలున్నారు. మృతిరాలి భర్త పోలేపల్లి మోషే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సిఐ వీరబాబు తెలిపారు.

# మిల్లర్లు సిండికేట్ అయి ధాన్యం కొనుగోలు ఆపడంతో రోడ్డెక్కిన రైతులు

వేములపల్లి ప్రభాతవార్త నవంబర్ 10:



ఆరుకాలం కష్టం చేసి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులు రాస్తారోకోకు దిగారు. ఖరీఫ్ సీజన్లో వర్షాలు సమృద్ధిగా కురవడంతో రైతులు వరి పంటను ఎక్కువగా వేశారు. ఇదే అదునుగా తీసుకున్న మిల్లర్లు రైతులు తీసుకువచ్చే ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించకుండా ధరకు అడగడంతో ఆగ్రహం చెందిన రైతులు వారు తీసుకొచ్చిన ధాన్యం ట్రాక్టర్లను నార్కట్పల్లి అద్దంకి రహదారిపై అడ్డంగా నిలిపి ధర్నాకు దిగారు. ప్రభుత్వం గిట్టుబాటు ధరను కల్పించాలని మిల్లర్లకు చెబుతున్న వారు పట్టించుకోకుండా సిండికేట్ అయి రైతులను దోచుకుంటున్నారు. 2400 రూపాయలకు కొనాల్సిన ధాన్యం ప్రస్తుతం 2100, 22వందలకే ధాన్యమును అడుగుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజుల కిందట స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని మిల్లర్లను కోరిన ఎమ్మెల్యే మాటను సైతం లెక్కచేయకుండా అడ్డగోలు రేట్లు పెడుతున్నారు మిల్లర్లు. రైతులు రాస్తారోకో చేయడం వల్ల నార్కట్పల్లి అద్దంకి రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచాయి. దీంతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న తాసిల్దార్ కోటేశ్వరి, పోలీసులు రాస్తారోకో దగ్గరికి వెళ్లి రైతులకు నచ్చజెప్పి గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో రైతులు రాస్తారోకోను విరమించారు

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..

. సత్తుపల్లి నవంబర్ 10 ప్రభాతవా

మ్తండల పరిధిలోని రేజర్ల గ్రామంలో ఐకెపి దిఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎండనక,వాననక, రేయింబవుళ్ళు,కష్టపడి పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర రాకుంటే,ఎంత ఇబ్బంది పడతాడు అనే ఆలోచనను పరిగణలోకి తీసుకొని,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు పొంగులేటి,తుమ్మల,బట్టి సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి లో కలిసి రైతులకు మద్దతు ధర ఏర్పాటు చేసి,



దొడ్డు ధాన్యానికి క్వింటాకు 2300 చొప్పున,సన్న రకం ధాన్యానికి రు..500రూపాయలు బోనస్ ఇచ్చిన చరిత్ర తెలంగాణ చరిత్రలో ఇప్పటివరకు రు..500 ఇచ్చిన బోనస్ ఎవరు ఇవ్వలేదని, ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి,నేరుగా రైతు అకౌంట్లో నగదు జమ చేయడం రైతులకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. దళారులతో పని లేకుండా, ప్రభుత్వమే కొనుగోలు చేయటం రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కొప్పుల రాఘవరెడ్డి,భూమా నాగిరెడ్డి, శ్రీనివాసరావు, రామ్ మోహన్, బాలకృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, మాజీ సర్పంచిజక్కుల ప్రభాకర్ లతోపాటు ఐకెపి ఎపిఎం సుబ్బారావు, ముత్తయ్యు,మల్లేశ్వరి, సరోజినీ,ప్రసాదు,విజయ్ దుర్గ,లక్ష్మీ,సౌజన్య, నాగమణి,జమున,భవాని తదితరులు. పాల్గొన్నారు.

# అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. .

సత్తుపల్లి నవంబర్ 10 ప్రభాతవా ర్త

సత్తుపల్లి నీలం రామచంద్రయ్య భవన్లో టియుసిఐసత్తుపల్లి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన జనరల్ బాడీ సమావేశం టీ యు సి ఐ జిల్లా కార్యవర్గ సభ్యులుఏ శరత్ అధ్యక్షతన జరిగింది . ఈ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య వక్తలుగా ..టియుసిఐ జిల్లా అధ్యక్షులుఏ.ఎంకన్న ప్రగతిశీల హమాలి అండ్ మిల్లు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్రప్రధానకార్యదర్శి డి శ్రీనివాసరావు.పాల్గొని ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో అసంఘటిత శ్రమజీవులకు నేడు బతుకు భద్రత లేదని సామాజిక భద్రత లేదని ఉత్పత్తి పంపిణీ రంగాల్లో పనిచేస్తున్న హమాలి అండ్ మిల్ వర్కర్స్ పనులు నిలిపివేస్తే ఎక్కడ సరుకులు అక్కడే ఉండిపోతాయని ప్రజల వద్దకు సరుకులు




చేరకపోతే పరిస్థితులు తీవ్ర సంక్షోభంగా మారుతాయి అని అలాంటి ముఖ్యమైన పాత్ర పోషించే శ్రమజీవులకు కనీస సామాజిక భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 600 రైస్ మిల్లు ,మార్కెట్ ,వ్యవసాయ, ఉత్పత్తుల ఎగుమతి దిగుమతుల్లో పట్టణ ప్రాంతాల్లో దుకాణాలలో సివిల్ సప్లై ఎఫ్సీఐ గోడౌన్ ట్రాన్స్పోర్ట్ మరియు పరిశ్రమలలో లక్షల మంది హమాలీ అండ్ మిల్ వర్కర్స్ పనిచేస్తున్నారని వారందరూ లక్ష్యమైన అసంఘాతరంగ కార్మిక సామాజిక భద్రత చట్టం ఏర్పాటు చేయాలని సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి పని భద్రత కల్పించాలని అర్హులైన ప్రతి హమాలీ కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించి డబల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు చేయాలని వివిధ సంస్థల పని చేస్తున్న హమాలీ కార్మికులందరికీ ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని తదితర డిమాండ్స్ సాధనకై కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు దారావత్ వెంకటేశ్వరరావు ధరావత్ శ్రీను శివ బట్ట వెంకన్న చెన్నారావు కళ్యాణ్ రావు అప్పారావు సత్తిబాబు నరసరావు యూసఫ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో సర్వేను పరిశీలించిన సూపర్‌వైజర్

తల్లాడ, నవంబర్ 10, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటి సమగ్ర సర్వేను సూపర్‌వైజర్ అయిన గిర్దావర్ పరిశీలించారు. ఆదివారం అన్నారుగూడెంలో ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో లబ్దిదారుల వివరాలను అడిగి పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్‌తో పాటు ఎన్యుమరేటర్లు పాల్గొనగా తహశీల్దార్ ఏ. వనజ, ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి సర్వేను పర్యవేక్షించారు.

## గృహ నిర్మాణ శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బొగ్గుల వెంకట్రామిరెడ్డి

తల్లాడ, నవంబర్ 10, ప్రభాతవార్త





గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు మరియు వర్క్ఇన్స్‌పెక్టర్ల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా బొగ్గుల వెంకట్రామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైద్రాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో వెంకట్రామిరెడ్డిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 1984లో గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్‌పెక్టర్‌గా విధుల్లో చేరి, 2019లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పదోన్నతి పొందిన వెంకట్రామిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ అమలుచేయడం కోసం కమిటీ కీలకంగా మారనుంది. ఈ సందర్భంగా బొగ్గుల వెంకట్రామిరెడ్డికి రాష్ట్ర అధ్యక్షుడు వారుగువ రవీందర్‌రెడ్డి, భాస్కర్‌కుమార్, వెంకయ్య, రఘువీర్, షరీఫ్, ఆంజనేయులు, రమేష్, దుర్గా ప్రసాద్‌లు అభినందనలు తెలిపారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి



తల్లాడ, నవంబర్ 10, ప్రభాతవార్త

రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేయడం కోసం సిద్ధంగా ఉందని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం మిట్టపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈ సీజన్ నుండి సన్న ధాన్యానికి క్వింటాకు రూ. 500లు బోనస్ కూడా ప్రకటించిందని గుర్తు చేశారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలని



తద్వారా దళారీ వ్యవస్థను నిర్మూలించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, దుండేటీ వీరారెడ్డి, పాశంగులపాటి లక్ష్మీనారాయణ, పాశంగులపాటి శైలజ, మీర్జా మైబు, కాంట్రాక్టర్ జక్కంపూడి కిషోర్, భూక్యా నాగేశ్వరరావు, సామినేని రామప్పారావు, పోట్రు శరత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త



పెనుబల్లి గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహుజన చక్రవర్తి, గోల్కొండ కోటను ఏలిన తొలి బహుజనవీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ విగ్రహాన్ని సత్తుపల్లి నియోజవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌లు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్నగౌడ్ ఘన చరిత్ర గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు పెనుబల్లి మండల గౌడ సంఘం కార్తీక మాస వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, పెనుబల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు, గౌడ సంఘం కమిటి సభ్యులు, విగ్రహ కమిటి సభ్యులు, విగ్రహదాతలు మరియు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్‌కు



## బిల్లులు చెల్లించండి

సత్తుపల్లి నవంబర్ 10 ప్రభాతవా ర్తత

ెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆదివారం సత్తుపల్లిలో మధ్యాహ్నం భోజనం పథకం వ్నర్కర్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం సమావేశం జరిగింది ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు నిమ్మటూరి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్చ్యాహ్న భోజన కార్మికులకు 13 నెల కాలంగా కోడిగుడ్ల బిల్లు ఇవ్వాలని 9. 10తరగతుల మెనూ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అలాగే అల్పాహారం బిల్లులను కూడా పది నెలలుగా పెండింగ్ గు ఉన్నాయని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వం తీసుకురావాలని ఈ సమావేశంలో పాల్గొన్న రామకృష్ణ అన్నారు

## సత్తెమ్మ గుడి వద్ద గుడి వద్ద వన సమారాధ వేడుకలు

సత్తుపల్లి నవంబర్ 10 ప్రభాత వార్త

సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో సత్తుపల్లి మండల అఖిల గాండ్ల,తెలీల సంఘం కార్తీక వన సమారాధన కార్యక్రమాల్లో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అలాగే మండలంలోని కిష్టారం సత్యమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసినబంజారా కులస్తులు వన సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయా నందు దంపతులు పాల్గొని బంజారా మహిళలతో ఆడి పాడి సందడి చేశారు..ఈ కార్యక్రమంలో సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రటరీ నరుకుల్ల అప్పారావు పలువురుతోపాటు బంజారా సంఘం నాయకులు రాముల్ నాయకు ఆ సంఘ ప్రముఖులు అఖిల గాండ్ల,తెలీల సంఘం పెద్దలు,మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు....

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేందుకు కృషి

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి

*• తుంగతుర్తి నవంబర్ 10, ప్రభాతవార్త*

త్వరలో జరగబోయే నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పీఆర్టీయూ టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని పద్మశాలి భవన్ లో జిల్లా సంఘం అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో జిల్లా నలు మూలాల నుండి విచ్చేసిన పి ఆర్ టి యు టి ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో మొదటి నుండి పి ఆర్ టి యు టి ఎస్ కు అవగాహన ఉందని అన్నారు.. ఉపాధ్యాయ సమస్యలపై మొదటినుంచి పోరాడేది పి ఆర్ టి యు యూనియన్ అని, గత ప్రభుత్వంలో 30 పిఆర్సి సాధించేందుకు మరియు ఉద్యోగుల పదవీ విరమణ వయసుని 61 సంవత్సరాలు పెంచడం కేవలం పి ఆర్ టి యు చేసిన కృషి మూలంగానే సాధ్యమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు బకాయి పడిన డిఏలు, వివిధ రకాల




పెండింగ్ బిల్లుల పరిష్కార కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. ఉపాధ్యాయులందరూ సంఘటితంగా ఏర్పడి ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ యాదాద్రి జిల్లాల అధ్యక్షులు డి.వి. ఫణి కుమార్, కుంట్ల అమరేందర్ రెడ్డి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జాన్ రెడ్డి ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు సుంకరి భిక్షం గౌడ్, జిల్లా శాఖ మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొలికొండ కోటయ్య విశాఖ కృపాకర్ రెడ్డి జ్యోతుల చంద్రశేఖర్ పప్పుల వీరబాబు చింతరెడ్డి రామలింగారెడ్డి ధర్మారపు వెంకటయ్య జిల్లా ఎన్నికల ఇన్చార్జిలు కందుకూరి శివశంకర్, సాదే లక్ష్మీనారాయణ తుంగతుర్తి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాటి సుధీర్ రెడ్డి, పోతరాజు చంద్రశేఖర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుజ్జ భాస్కర్ రాష్ట్ర, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## కరెంటు తీగల పై విరిగి పడిన

### చెట్టుకొమ్మట్టించుకోని ఆర్ అండ్ బి విద్యుత్ శాఖ అధికారులు

*నాగారం నవంబర్ 10 నాగారం*

నుండి తుంగతుర్తి వెళ్ళే రోడ్డు పక్కన నాగారం గ్రామ శివారులోని కాటమయ్య గుడి దగ్గర చెట్టు పూర్తిగా ఎండిపోవడంతో నిన్న రాత్రి ప్రమాదవశాత్తు చెట్టు కొమ్మ విరిగి విద్యుత్ తీగలపై పడింది. ఆ సమయంలో ఎటువంటి వాహనాలు రాకపోవడంతో ప్రమాదం తప్పిందని ప్రజలు వాపోతున్నాయి. ఉదయం రోడ్డు భవనాల శాఖ అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసినప్పటికీ సాయంత్రం వరకు ఆర్ అండ్ బి అధికారులు విద్యుత్ శాఖ అధికారులు చెట్టు కొవ్మను విద్యుత్ తీగలపై నుండి తొల గించకపోవడం వారి పనితనానికి నిదర్శనమని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పం దించి ప్రమాదాన్ని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు



## డి టి ఎఫ్ మండల అధ్యక్షుడిగా పరమేష్

*మోతె.. నవంబర్10, ప్రభాత వార్త..*



డిటిఎఫ్ మండల అధ్యక్షుడిగా పరమేష్ ను ఆదివారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో నియమించినట్లు తెలిపారు. ఉపాధ్యక్షులు గా అనంతుల వెంకన్న, సిహెచ్. రాజేశ్వరి,ఎం. జానయ్య, ప్రధాన కార్యదర్శి పి వీరాంజనేయులు, కార్యదర్శులు సైదులు ,రాంబాబు, రమేష్ లను ఎన్నుకున్నారు. డిటిఎఫ్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన పరమేష్ మాట్లాడుతూ సామాజిక బాధ్యత కలిగిన సంఘంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషి చేస్తారని తెలిపారు. పెండింగ్ సమస్యలన్నింటినీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ చెరుకు సింహాద్రి, ఆర్. నాగయ్య, కవిత, ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్ చారి, సభ్యులు క్రాంతి కుమార్, తిరుమల, తదితరులు పాల్గొన్నారు

## తండ్రికి తల కొరివి పెట్టిన కూతురు

*మోతె.. నవంబర్10, ప్రభాత వార్త..*

తండ్రికి కూతురు తల కొరివి పెట్టిన ఘటన మండల పరిధిలోని విభలాపురం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం తిమ్మిడి ఉపేందర్(25) అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మృతుడికి 6 ఏళ్ళు, 3 ఏళ్ల ఇద్దరు కూతుర్లు కలరు. చిన్న వయసు లోనే తండ్రి చనిపోవడంతో పెద్ద కుమార్తె మోక్షిత తల కొరివి పెట్టింది.. ఈ దృశ్యాన్ని చూసిన పలువురు గ్రామస్తులు కంటతడి పెట్టారు... దీంతో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి

## నిర్ణీత సమయంలో సర్వేను పూర్తి చేయాలి

*నూతనకల్.. నవంబర్ 10 ప్రభాతవార్త.*



.నిర్ణీత సమయంలో సర్వేను పూర్తి చేయాలని తహసిల్దార్ శ్రీనివాసరావు సర్వే ఎన్యుమరేటర్లకు సూచించారు. ఆదివారం మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామంలో సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ,కుల సర్వేలో భాగంగా నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ బ్లాక్ నెంబర్ 46,52 లలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్ణీత సమయంలో సర్వేను పూర్తి చేయాలని,అలాగే ఏ ఒక్క కుటుంబమును కూడా వదిలి వేయకుండా పారదర్శకంగా సర్వేను పూర్తి చేయాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. అనంతరం ఎర్ర పహాడ్ లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. నిర్ణీత తేమశాతం వచ్చేటట్లు ధాన్యాన్ని ఆరబెట్టాలని తెలిపారు. ఆరబెట్టిన తేమ శాతం కలిగిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యవతి, ఎన్యుమరేటర్లు,కుటుంబ సభ్యులు,కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

*తుంగతుర్తి. నవంబర్ 10. ప్రభాతవార్త*

తుంగతుర్తి మండలం లోని వెంపటి గ్రామానికి చెందిన శిగ గౌతమి చిన్నతనంలోనే తల్లిదండ్రులు మృతి చెందారు, ఆమె బాగోగులను తాత శిగ రాములు నానమ్మ చూసుకుంటున్నారు,, చిన్నతనం నుండి సర్కారు బడిలో చదివి, వైద్యురాలు కావాలనే కోరికతో నీట్ పరీక్షకు హాజరై అత్యుత్తమ ర్యాంకు సాధించి మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో లీతీతీలీ సీట్ సాధించింది., నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని గౌతమి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం ఇటీవల పత్రికల్లో వచ్చిన కథనాలు చూసిన భువనగిరి మాజీ ఎంపి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గారు ఆదివారం విద్యార్థిని గౌతమి కి తక్షణ సాయంగా ..20,000/ (ఇరవై వేల రూపాయలు) ఆర్థిక సాయం అందజేసారు అలాగే వెంపటి గ్రామ ఉద్యోగ సంఘం. గ్రామస్తులు ఒక లక్ష 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.జి ఎం ఎస్ ట్రస్ట్ వారు 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు కష్టకాలంలో తమకి అండగా నిలిచిన వారికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని విద్యార్థిని గౌతమి మరియు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాంపాటి రాధాకృష్ణ గౌడ్. బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్. వెంకటేశ్వర్లు గౌడ్. వెంకటయ్య గౌడ్. వెంకన్న గౌడ్. అంజయ్య గౌడ్. శ్రీనివాస్ గౌడ్. తొట్ల సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు






## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్

*తిరుమలగిరి నవంబర్ 9 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండలంలోని గ్రామాలలో పోలింగ్ కేంద్రాల సందర్శ నఆదివారం నాడు బండ్లవల్లి,గుండెపురి,వెలిశాల గ్రామంలో స్పెషల్ కాంపెయిన్ పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ బి.హరి ప్రసాద్ పరిశీలించారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోగలరు.ఏదైనా తప్పులు ఉన్నచో ఫారం8 ద్వారా దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు

## కాళోజి కవిత పోటీల్లో కొత్తగూడెం వాసికి జాతీయ ప్రతిభా పురస్కారం

*తుంగతుర్తి నవంబర్ 10. ప్రభాతవార్త*



మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామానికి చెందిన కవి సినిగేయ రచయి తఉప్పుల వెంకన్న (అభి)కి ప్రజా కవి కాళోజి స్మారక జాతీయ ప్రతిపాపరస్కారం లబిoచింది. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో భారత్ కల్చరల్ అకాడమీ తెలుగు టెలివిజన్ రచయితల సంఘం సంయుక్త నిర్వహణలో శనివారం నిర్వహించిన ప్రజా కవి కాళోజి స్మారక జాతీయ స్థాయి కవిత పోటీలు హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పురస్కార గ్రహీత అభి ఉప్పులను శాలువా మెమొంటో ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో భారత్ కల్చరల్ అకాడమీ, తెలుగు టెలివిజన్ రచయితల వ్యవస్థాపక అధ్యక్షులు నాగబాల సురేష్, సిని దర్శకులు ప్రేమ్‌రాజ్, రచయితలు మోనశ్రీ మల్లిక్, వెనిగళ్ళ రాంబాబు,రఘునందన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

*నాగారం నవంబర్ 10*



నాగారం మండలం పసునూరు గ్రామానికి చిత్తలూరిహరీష్ అబ్దుల్లాపుర్మెట్ లో కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తూ దసరా పండుగ కి సొంత గ్రామనికి వచ్చి గుండెపోటుతో మరణించారు. ఆదివారం సూర్యాపేట జిల్లా 2012 బ్యాచ్ కి చెందిన కానిస్టేబుల్ బృందం తమ వంతు సహాయంగా హరీష్ భార్య ప్రియాంకకు 2,55,500 రూపాయల ఆర్థిక సహాయం ను అందజేశారు . హరీష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామనీ అన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన ముస్లిం సోదరుడు

*మోతె.. నవంబర్10, ప్రభాత వార్త*



..అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు అన్నదానం చేసి ముస్లిం సోదరుడు మత సామరస్యాన్ని చాటుకున్నాడు. ఆదివారం మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామానికి చెందిన షేక్ నజీర్ తన నివాసంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశాడు. దగ్గరుండి స్వాములకు భోజనాన్ని వడ్డించాడు. మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే భావనతో అన్నదానం చేసినట్లు తెలిపాడు. అంతకుముందు గురుస్వామి కళింగ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్వాములు పులిగుజ్జు అంజయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు

# కుక్క ఉందంటూ మాత శిశు సంరక్షణ సేవలు అందించని ఆసుపత్రి సిబ్బంది

*రాజాపేట, నవంబర్ 10 ప్రభాతవార్త*

డెలివరీ సమయంలో తప్పుడు రిజిస్ట్రేషన్ చేసి తర్వాత డెలివరీ అయిన వ్యక్తి ఇంటి వద్ద కుక్క ఉందని అందుకే వైద్యసేవలు అందించలేదని రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, డాక్టర్ పట్టించుకోకపోవడం ఆశ్చర్యాన్ని గొలుపుతున్నాయి. రాజపేట మండలం రేనికుంట గ్రామానికి చెందిన ధర్మ శైలజ ప్రసూతి సమయంలో, అనంతరం జరిగిన సంఘటనలు కక్ష సాధింపు తోనే చేసినట్లు స్పష్టమవుతున్నాయి. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ధర్మ శైలజ డెలివరీ అయి మగ బిడ్డకు జన్మనివ్వగా అంతకు 21 రోజుల ముందు రాజపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడబిడ్డకు జన్మనిచ్చినట్లు కంప్యూటర్ లో నమోదు చేశారు. దీంతో సదరు ధర్మ శైలజ డెలివరీ ధృవీకరణ పత్రం తీసుకోలేకపోయింది. అంతేకాకుండా డెలివరీ అయిన తర్వాత తన తల్లిదండ్రుల గ్రామమైన రాజపేట మండలం చల్లూరు కు వచ్చిన శైలజకు మాత శిశు సంరక్షణ సేవలు అందించకుండా రాజపేట ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది రక్షపూరిత చర్యలు చేపట్టారు. డెలివరీ అయిన తల్లిని, పాపకు వైద్య సేవలు నాలుగు విడుతలుగా అందించాల్సి ఉండగా అందించలేదు. ఈ విషయాలన్నీ లిఖిత పూర్వకంగా ఈనెల 4వ, తేదీన సోమవారం గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు బాధితురాలు ధర్మ శైలజ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ యశోద 5వ, తేదీన రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంబంధిత ఏఎన్ఎం ఆశా వర్కర్లతో విచారణ జరిపారు. మాత శిశు సంరక్షణ సేవలందించేందుకు ధర్మ శైలజ ఇంటి వద్ద కుక్క ఉండడంతో వెళ్లలేదని ఏఎన్ఎం ఆశ కార్యకర్తలు చెప్పడం తో విచారణకు వచ్చిన డాక్టర్ యశోద ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురై ఆగ్రహం చెందారు. కుంటి సాకులు చెప్పడం తో డెలివరీ సమయంలో తర్వాత సేవలలో కావాలనే పొరపాట్లు చేస్తున్నారని డిప్యూటీ డిఎంహెచ్వో అన్నారు. అనంతరం ధర్మ శైలజ అత్తమామల గ్రామమైన రేణిగుంటలో లేని కారణంగా తల్లిదండ్రుల గ్రామమైన చల్లూరు లో ఉండడంతో డిప్యూటీ డిఎంహెచ్ఓ యశోద స్వయంగా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇన్ని తప్పులు చేస్తున్నా రాజపేట ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్ స్పందించకపోవడంతో తనను కావాలనే ఇబ్బందులకు గురి చేస్తున్నారని న్యాయం జరిగే వరకూ, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకునే వరకు ఊరుకునేది లేదని శైలజ హెచ్చరించారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*..ఆలేరు నవంబర్ 10 ప్రభాతవార్త*

ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు కి చెందిన వల్లెపు పెంటమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందడంతో .విషయం తెలుసుకున్న 6వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి 5000/ రూపాయలు హార్దిక సహాయాన్ని అందజేశారు. . వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ , సీనియర్ నాయకులు పల్లె శ్రీనివాస్ . వల్లెపు కుమార్,ఆలేటి పాండు. విజయ్, మల్లేష్, గణేష్, వార్డ్ ఉపాధ్యక్షులు కమ్మంపల్లి శివకుమార్, వార్డ్ యూత్ అధ్యక్షులు పర్శ నరేష్,సంగి విక్రమ్,ఎస్ సి



సెల్ అధ్యక్షులు సంగి రంజిత్,ఎన్ ఎస్ యూ ఐ యూత్ నాయకులు పుప్పాల రాజేష్, ఊత పవన్,తదితరులు పాల్గొన్నారు

# సోమలింగానికి దడువాయిలు సంతాపం



*తిరుమలగిరి నవంబర్ 10 ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్ర దడువాయి యూనియన్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మార్కెట్ యార్డులో ఉమ్మడి నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు అయినా గంజి సోమలింగం ఇటీవల అకాల మరణం చెందడంతో వారి ఆత్మకు శాంతి చేకూరాలని తిరుమలగిరి మార్కెట్ దడువాయి యూనియన్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర దడ్వాయి యూనియన్ అధ్యక్షుడు సరసాని సురేందర్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్ల అధ్యక్షులు రావులకొల్లు వెంకన్న తిరుమలగిరి దడువై అధ్యక్షుడు కందుకూరు గణేష్ మరియు తెలంగాణ రాష్ట్ర దడువాయి సభ్యులు పాల్గొన్నారు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు

## బిల్వ, ఉసిరి చెట్టు కింద సామూహిక దీపారాధన

*రాజాపేట, నవంబర్ 10 ప్రభాతవార్త*

కార్తీక మాసంలో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలోని బిల్వ, ఉసిరి చెట్ల కింద శనివారం రాత్రి శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం మహిళలు దీపారాధన చేశారు. ఈ కార్యక్రమంలో బిర్రు భాగ్య లక్ష్మి , ర్యాపాక భాగ్యలక్ష్మి, చామకూర అరుణ, బోగ లత, అమృత, పెంట రజిత తదితరులున్నారు



## నూతన గృహప్రవేశం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

*ఆలేరు నవంబర్ 10 ప్రభాతవార్త*



ఆలేరు మున్సిపాలిటీ 8 వార్డు లు బి సి కాలనీలో నూతన నిర్మించిన యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఫిజికల్ డైరెక్టర్ పూల నాగయ్య గృహప్రవేశంకు ఆదివారం ఆలేరు మాజి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని,.ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, ఆడెపు బాలస్వామి,మాజి డైరెక్టర్ పత్తి వెంకటేష్, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, కటకం బాలరాజు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

## బీసీ గులగలను విజయవంతం చేయాలి

*తిరుమలగిరి నవంబర్ 10 ప్రభాతవార్త.*



తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం బీసీ కులగణన సర్వేను విజయవంతం చేయాలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ కుల గణన నిర్ణయాన్ని నెరవేర్చాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటిసారిగా కుల గణనను విజయవంతం చేయాలని సర్వేకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.అట్టి నిర్ణయాన్ని బలపరుస్తూ శాసనసభ్యులు మందుల సామేలు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ సర్వే అధికారులతో కలిసి ప్రతి ఇంటింటికి తిరుగుతూ సర్వే ఫలితాలను రాహుల్ గాంధీకి బీసీలకు చేస్తున్నటువంటి మద్దతును సమర్థంగా వివరించాలని సూచన చేయడం జరిగిందని ఆయన తెలిపారు వారి సూచనలు కనుగుణంగా ఆదివారం అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి బీసీ కుల గణన సర్వేలో పాల్గొని దాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి సమావేశంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరాల వీరేష్ అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు




## శ్రీమన్నారాయణ భక్త బృందం సామూహిక పారాయణం

*రాజాపేట, నవంబర్ 10 ప్రభాతవార్త*

కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి శ్రీ శ్రీమన్నారాయణ భజన బృందం సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిర్రు భాగ్య లక్ష్మి , ర్యాపాక భాగ్యలక్ష్మి, చామకూర అరుణ, బోగ లత, అమృత, పెంట రజిత తదితరులున్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ, ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విష్ణు సహస్రనామ మహిళా బృందం సభ్యులు చెప్పారు

## పదవ జోనల్ స్థాయి క్రీడ మేళాకు సర్వం సిద్ధం

*రాజాపేట, నవంబర్ 10 ప్రభాతవార్త*



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ పదవ జోనల్ స్థాయి క్రీడలు బాలుర విభాగంలో ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు రాజాపేట గురుకుల పాఠశాల/కళాశాల నందు నిర్వహించెందుకు సర్వం సిద్ధమైంది. ఈ క్రీడల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జోనల్ ఆఫీసర్ ఎస్ .విద్యా రాణి,డి.సి.ఓ జగదీశ్వర్ రెడ్డి,ప్రిన్సిపాల్ పి.సుధాకర్,క్రీడల సమన్వయకర్త జి.శ్రీనివాస్,పి.డి వెంకటేశ్వర్లు,వైస్ ప్రిన్సిపాల్ బి.రాజు లు తెలిపారు

## స్వామివారిని దర్శించుకున్న మాజీ ఉపరాష్ట్రపతి శ్రీమతి ముప్పారపు ఉష..

*యాదగిరిగుట్ట నవంబర్ 10 ప్రభాతవార్త:*



యాదాద్రి లక్ష్మి నరసింహా స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఉపరాష్టపతి శ్రీమతి ముప్పారపు ఉష వారికి ఆలయ కార్య నిర్వహణ అధికారి భాస్కరరావు దర్శనం, ఏర్పాట్లు గావించి అనంతరము శ్రీ స్వామి వారి దర్శనానంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు అనంతరము శ్రీ స్వామి వారి ప్రసాదం అందజేశారు.

## 12న, చౌటుప్పల్ లో ఏఐటీయూసీ జిల్లా సదస్సు

*రాజపేట, నవంబర్ 10 ప్రభాతవార్త*



ఈనెల 12న, చౌటుప్పల్ లో జరిగే ఏఐటీయూసీ జిల్లా స్థాయి శిక్షణ శిబిరాలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు పిలుపునిచ్చారు. ఆదివారం రాజపేట మండల కేంద్రంలో జిల్లా స్థాయి శిక్షణ శిబిరాల కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించింది స్వాతంత్రానికి పూర్వం కార్మికుల సమస్యల కోసం పరిష్కారం కోసం అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిన సంఘం ఏఐటిసి అని అన్నారు. ఈ నేపథ్యంలో కార్మికులకు సంఘ నాయకులకు చట్టాల పైన అవగాహన కలిగించడానికి ఈ శిక్షణ శిబిరాలు దోహద పడతాయని ఆయన అన్నారు ఈ నెల 12న చౌటుప్పల్ లో జరిగే శిక్షణ శిబిరాలలో అన్ని సంఘాలకు సంబంధించిన సంఘటిత సంఘటిత రంగాలకు సంబంధించిన కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం యాదగిరిగుట్ట మండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్ గారు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలత రక్త కేశవులు కర్ణాకర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెంచికల్ దిన్న చెరువులో ఉచిత చేపలు పంపిణీ

*నేరేడుచర్ల నవంబర్10(ప్రభాతవార్త)..*

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీలో భాగంగా నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె ఊర చెరువుకు పంపిణీ చేశారు, ఈసందర్భంగా సొసైటీ సభ్యుడు ఇంజమూరి వెంకటయ్య మాట్లాడుతూ గడిచిన కాలమంతా కాంట్రాక్టరులకు ఇవ్వబడి మేము నష్టా లపాలైనామని మా సొసైటీ చరిత్రలోనే సొసైటీ స్థాపితం నుండి నేడు తొలిసారి సభ్యులం కాంట్రాక్టులకు ఇవ్వకుండా చేప సంపదను పెంచదలచినామని మా చెరువు విస్తీర్ణానికి తగ్గట్టుగా చేప పిల్లలను తక్కువలో అతి తక్కువగా సరఫరా అయినట్లు పేర్కొన్నారు, సంబంధిత అధికారులు పరిశీలించి మరికొన్ని చేప పిల్లలను సరఫరా చేయాలని కోరారు,నాణ్యమైన చేపపిల్లలను పంపిణీ చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి స్థానిక ఎమ్మెల్యే , రాష్ట్ర మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకట రెడ్డి కి , కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో సిరికొండ నాగయ్య యామగాని లచ్చయ్య సిరికొండ మట్టయ్య యడవల్లి వెంకటకృష్ణ యామగాని రాంబాబు సిద్దపంగు శ్రీను సిద్దపంగు శ్రవణ్ నాయిని వెంకన్న నాయిని సైదులు యాగాని నరేష్ సిరికొండ మధు యడవల్లి రాహుల్ యడవెల్లి నరేష్ బచ్చలకూరి శ్రీరాములు కుక్కడపు ఉస్సేన్ సిద్దపంగు సోమయ్య యడవెల్లి చంద్రయ్య గజగంటి శ్రీను చిలకరాజు జాన్ వగ్గు సైదులు యడవెల్లి సైదులు యామగాని వెంకట రమణ రాచూరి సురేష్ రాచూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అజేయం కమ్యూనిజం దోపిడి పై ఆగదు పోరాటం

**. సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్**

**ఘనంగా సీపీఐ శతాబ్ది దినోత్సవ వేడుకలు...**

**హుజూర్నగర్ లో ఎర్ర జెండాలతో సిపిఐ నాయకులు కార్యకర్తల ర్యాలీ..**

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త, నవంబర్ 10,*

కమ్యూనిజం అజేయం, దోపిడీ పై ఆగదు సిపిఐ పార్టీ పోరాటమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలో సిపిఐ 100 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా గాంధీపార్కు సెంటర్ నుండి సిపిఐ కార్యాలయం వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో సిపిఐ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో సిపిఐ నాయకుల సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడారు. పేద, కార్మిక ప్రజలకు అండగా ఎర్రజెండా నిలిచిందని, అనేక పోరాటాల ద్వారా బడుగు, బలహీనవర్గాల సామాజిక న్యాయ సాధనకై, వారి సమస్యల పరిష్కారానికై సిపిఐ పోరాడింది అన్నారు. . సిపిఐ వంద సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పార్టీలో ని సీనియర్ నాయకులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సిపిఐ పార్టీ పోరాటాల చరిత్రను నాయకులకు కార్యకర్తలకు వివరించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అనేక మంది పార్టీ నాయకులు పాల్గొని అమరులయ్యా రన్నారు. అమరవీరుల పోరాట స్ఫూర్తితో పార్టీ నాయకులు,



కార్యకర్తలు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రమ దోపిడికి వ్యతిరేకంగా స్వార్థం లేని నూతన సమాజం నిర్మించడమే లక్ష్యంగా వందేళ్ల నాడు భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని పేద ప్రజల సమస్యలే అజెండాగా నేడు ముందుకు సాగుతున్నామని భారతదేశంలో జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలలో పాల్గొన్న సిపిఐ పార్టీ మాత్రమే అని సగర్వంగా ప్రకటించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యూవుల రాములు, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, కంబాల శ్రీనివాస్, ఎం.వెంకటేశ్వర్లు, ఉత్తేల నారాయణరెడ్డి, దేవరం మల్లీశ్వరీ, ధూళిపాళ ధనుంజనాయుడు, గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, జడ వెంకన్న, సోమగాని కృష్ణ, ఇందిరాల వెంకటేశ్వర్లు, సుందరి పద్మ, జక్కుల రమేష్, ఎల్లావుల రమేష్, మామిడి వెంకయ్య, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో 310 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా3.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాం సేకరణ

**జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు**

*నేరేడుచర్ల, నవంబర్10(ప్రభాతవార్త):*

సూర్యాపేట జిల్లాలో ప్రస్తుత వానాకాలం పంటలో 310 కేంద్రాల ద్వారా 3.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ పర్సు రాంబాబు అన్నారు,ఆదివారం నేరేడుచర్లలో ఇంటింటా సమగ్రసర్వే, మార్కెట్ యార్డులో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, కేంద్ర ప్రాథమిక పాఠశాలలో ఓటు నమోదు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రైవేట్ మార్కెట్లో విక్రయించిన ధాన్యానికి ధరల వ్యత్యాసంపై అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి బోనస్ పొందాలని సూచించారు ,జిల్లాలోని 23 మండలాల్లో 2853 బ్లాక్ లలోమొత్తం 3.75 లక్షల గృహాలు ఉన్నాయని గుర్తించామని, సమగ్ర సర్వే చేయడానికి 278 మంది సూపర్వైజర్లు. 2711 మంది ఎన్యుమరేటర్లను నియమించినట్లు తెలిపారు. సుమారు ఒక్కొక్క ఎన్యుమరేటర్లు 150 నుంచి 170 గృహాలు సర్వే చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గృహాలకు స్టిక్కరింగ్ 100శాతం పూర్తి చేశామన్నారు. తొలిరోజు శనివారం 8500 గృహాల్లో సర్వే పూర్తి చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ఎన్యుమరేటర్లు గృహ



యజమానుల నుంచి సమాచారం సేకరించి దరఖాస్తుల్లో పూర్తి చేయాలన్నారు. ఒక్కొక ఎన్యుమరేటర్లు ప్రతి రోజు 20 సర్వే చేయాలని, ఎవరు అలసత్వం వహించరాదని హెచ్చరించారు. 1125 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేయడం కోసం ఎన్నికల కమీషన్ మరో అవకాశం ఇచ్చిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు నమోదులో ఏవైన తప్పులు ఉన్నా మార్పులు చేర్పులు సరిచేసుకోవచ్చని సూచించారు. ఆయన వెంట నేరేడుచర్ల తాసీల్దార్ సురగి సైదులు, డిప్యూటీ తాసీల్దార్ మోనిక, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి,ఆర్ ఐ నర్సయ్య సిబ్బంది తదితరులు ఉన్నారు




## ప్రభుత్వం కుల గణన గొప్ప నిర్ణయం..

**- బిసి విద్యార్థి నాయకురాలు చీకూరి లీలావతి**

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 10 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపట్టడం హర్షించదగ్గ గొప్ప నిర్ణయమని బిసి విద్యార్థి నాయకురాలు చీకూరి లీలావతి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో విలేకరులతో మాట్లాడుతూ బిసిలకు న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చట్టం చేయాలని, బిసిలలో 100కు పైగా ఉప కులాలు ఉన్నాయని, బీసిలకు దామాషా ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన కులగణన పత్రంలో అవసరం లేని కాలాలను కూడా ప్రభుత్వం గమనించి తొలగించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా తక్షణమే బిసిల కుల గణన చేయాలని, బిసిల గళం ఢిల్లీ వరకు వినిపించాలని కోరారు. బిసిలకు రాజ్యాంగ ఫలాలు అందించినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు.

## కందిబండలో సమగ్ర సర్వేను పరిశీలించిన తహసిల్దార్ జ్యోతి

*మేళ్లచెరువు నవంబర్ 10 ప్రభాతవార్త*



మండలంలోని కందిబండ గ్రామంలో ఆదివారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలు నమోదు చేసే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను తహసిల్దార్ జ్యోతి పరిశీలించారు. తప్పులు లేకుండా సక్రమంగా నమోదు చేయాలని ఎన్యుమరేటర్లను కోరారు. గ్రామ ప్రజలంతా ఇంటింటి సర్వేకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో సూపర్‌వైజర్ పొనగండ్ల నారపురెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శి షేక్ రషీద్, గురుస్వామి, కేశగాని ఉపేందర్, దేవిరెడ్డి అరుణ, చింతకాయల నరేష్, నాగిరెడ్డి, శ్రీలక్ష్మి, రమేష్, వీరన ్న, వెంకటేశ్వరచారితోపాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీసూర్యదేవునికి ఘనంగా సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు నవంబర్ 10 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వె ంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం కార్తీక మాసోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శ్రీసూర్యదేవునికి సహస్ర నామఅర్చనలు, అభిషేకములు, హారతులు, సూర్యనమస్కారములు, దీపప్రార్థనలు, ఆకాశ దీపోత్సవములు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార ్యక్రమాల్లో నరగిరినా ధుని రంగభట ్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు. కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వేముల గోపాల్ మృతి ఏఐటిసి కార్మిక సంఘానికి తీరని లోటు

**.ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్**

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 10,*

వేముల గోపాల్ మరణం ఏఐటిసి సంఘానికి తీరని లోటు అని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. దివంగత వేముల గోపాల్ మృతదేహం పై ఏఐటీయూసీ జెండాను కప్పి శ్రద్ధాంజలి ఘటించి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాసు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ వేముల గోపాల్ అనేక సంవత్సరాలు లోకల్ హమాలీ నాయకుడిగా సేవ చేశారని, కార్మికుల సంక్షేమం,ఐక్యత కోసం, పాటుపడేవారని వారన్నారు. కార్మికుల హక్కుల కోసం హుజూర్నగర్ పట్టణంలో జరిగిన అనేక పోరాటాల్లో ఆయన పాత్ర గొప్పదన్నారు. గోపాల్ ఆశయ సాధన కొరకు భవిష్యత్తులో మరిన్ని కార్మిక పోరాటాలు చేయాలని జల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్,సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ప్రాంతీయ నాయకులు ఇందిరాల వెంకటేశ్వర్లు, చింతకుంట్ల విజయ, కాంగ్రెస్ నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి, వేముల వెంకన్న, రాజు, చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# భారత కమ్యూనిష్టు పార్టీ ఉత్సవాలను విజయవంతం చేయాలి

*చిలుకూరు, నవంబర్ 10 ప్రభాతవార్త :*

డిసెంబర్ 30వ తేదిన నల్లగొండలో జరుగు భారత కమ్యూనిష్టు పార్టీ 100 సం,అడుగిడుతున్న సందర్భంగా నిర్వహించు పార్టీ ఆవిర్భావ ఉత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులను కొరారు.ఆదివారం మండలకేంద్రంలోని డిఎన్ భవన్‌లో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారు.ఎంతో ఘనమైన చరిత్ర కలిగి స్వాతంత్ర్య ఉద్యమంలో ఎన్నో నిర్బందాలను ఎదుర్కొని దేశవ్యాప్తంగా ప్రజా సంఘాలను నిర్మాణం చేసుకొని ప్రాణ త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. చిలుకూరు మండలంలో 1050 సభ్యత్వం కలిగి ఉందని, ఉత్సవాలనుఘనంగా నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కొరారు. చేపూరి కొండల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలోమండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, ఎస్కె సాయిబెల్లి,



కాంపాటి వెంకటయ్య, రెమిడాల రాజు, దొడ్డా వెంకటయ్య, తాళ్లూరి రామారావు, సిరాపురపు శ్రీనివాసరావు, జయసుద, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# బిపి రాములు సేవలు మరువలేనివి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, నవంబర్ 10 ప్రభాతవార్త*

చౌటుప్పల్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి స్వర్గీయ బట్టపోతు రాములు చేసిన సేవలను మరువలేనివని, ఆ కుటుంబం వృద్దులకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. తంగడపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బట్టపోతు రాములు 71వ జయంతి సందర్భంగా ఆయన సతీమణి మాజీ ఎంపిటిసి బట్టపోతు కరుణ కుటుంబ సభ్యులు వృద్దులకు సమకూర్చిన వాకర్స్, స్టాండ్స్, చేతి కర్రలు, బ్లాంకెట్స్‌లను మున్సిపల్ చైర్మన్ ముఖ్య అతిధిగా పాల్గొని వృద్దులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిపి.రాములు కుమారులు బి.విక్రమ్‌కుమార్, బి.వరుణ్‌కుమార్, భావన, కౌన్సిలర్ ఉబ్బు వరమ్మ వెంకటయ్య, ఆలె నాగరాజు, అంతటి బాలరాజు, పోలోజు వనిత



అనిల్‌చారి, నాయకులు ఎండి.ఖయ్యూం, శ్రీనివాస్; కేతరాజు అచ్చయ్య, ఆవుల రేణుక, గణేష్, ఉప్పునూతల నర్సింహా, బొమ్మకంటి కిషోర్, శ్యామకూర రాజయ్య, జువ్వి రఘుపతి, కొయ్యడ స్వామి, జువ్వి అశోక్, బోడ నవీన్ తదితరులున్నారు.

# రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ పర్యటనను జయప్రదం చేయండి

*చౌటుప్పల్, నవంబర్ 10 ప్రభాతవార్త*

బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా॥కె.లక్ష్మణ్ ఈ నెల 11న చౌటుప్పల్ పర్యటనను జయప్రదం చేయాలని బిజెపి మండల, పట్టణ అధ్యక్షులు చినుకని మల్లేశం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి పార్టీ శ్రేణులను కోరారు. ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, జైకేసారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి రైతులతో మాట్లాడటం జరుగుతుందని, పార్టీ శ్రేణులు తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు మునగాల అమరేందర్‌రెడ్డి, పక్కీరు



శ్రీనివాస్‌రెడ్డి, లగ్గోని పాండు, పబ్బతి శేఖర్, పగిళ్ల కిరణ్‌కుమార్‌రెడ్డి, జక్కలి శ్రీశైలం తదితరులున్నారు.

# విద్యానగర్‌లో సిసి రోడ్డు నిర్మాణాలు

*చౌటుప్పల్, నవంబర్ 10 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలోని విద్యానగర్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడం కోసం కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణంలోని విద్యానగర్‌లో బొబ్బిళ్ల మురళి నివాసం, బొడ్రాయి పక్కన చేపట్టిన సిసి రోడ్డు పనులను ఆయన ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఎంఎస్.గార్డెన్స్‌లో ఆదివారం 11వ వార్డుకు చెందిన గంజి క్రాంతి కుమార్ వివాహ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, స్థానిక కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్,



రామాలయం గుడి చైర్మన్ బొబ్బిళ్ల మురళి, గోశిక వినయ్, చెరుకు లింగస్వామి, ఉష్కాగుల నాగరాజు, సుర్వి మల్లేశం, సాయి, ముద్దం సత్తయ్య తదితరులున్నారు.

# బొగ్గు రోజువారి లక్ష్యాలను అధిగమించాలి

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

సింగరేణి ఇల్లందు ఏరియాలో సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్, ప్లానింగ్ జి.వెంకటేశ్వర రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఆదివారం ఇల్లందు ఏరియా లోని కోయగూడెం ఉపరితల గని, జేకే 5 ఉపరితల గనుల నందు పర్యటించి అక్కడ జరుగుతున్న పనుల వివరాలను ఏరియా జియం జాన్ ఆనంద్ ను అడిగి తెలుసుకున్నారు. ఓసి పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను, రోజు వారి బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్షియాలను అధికమించాలని, అంతేకాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్షియాలను అధిగమి0చాలని అన్నారు.తదుపరి వారు నూతన జేకే ఉపరితల గని ప్రారంభించబడే స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వారు జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా గనులు మరియు విభాగాల అధిపతులతో నూతన జేకే ఉపరితల గనికి సంభందించి పనుల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన జేకే ఉపరితల గనికి సంభందించి మొదటి దశ అనుమతులు వచ్చాయని తదుపరి అనుమతులకోరకు చేయవలసిన పనుల వివరాలను సంభందిత అధికారులకు తెలియజేస్తూ తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జియం(సిపిపి) ఎ.మనోహర్, జియం(పిపి) కే.ఎ
ాయిబాబు,జియం(హెచ్.ఆర్.డి )ఇ.కృష్ణయ్య, యస్ ఓ టూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఎజియం(ఐఇ)గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ కృష్ణ మోహన్, రామస్వామి, డిజియం(పిపి)మధర్, డిజియం(పర్సనల్) మోహన్ రావు, డిజి యం(సర్వే)బాలాజీ నాయుడు, డిజియం (సివిల్) రవికుమార్, మేనేజర్ లు సౌరబ్ సుమన్, పూర్ణ చందర్, ఇతర అధికారులు నాగరాజు నాయక్, దిలీప్ కుమార్, మహేష్, అంజి రెడ్డి, శివకుమార్,యాస శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.




# సత్య లయన్ చారిటబుల్ ఉచిత కంటి వైద్య శిబిరం

*ఇల్లందు టౌన్, ప్రభాతవార్త:*



శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ మానుకోట వారు. ఆదివారం రోజు ఇల్లందు మున్సిపాలిటీ ఆర్ అండ్ ఆర్ కాలనీ, జెకె కాలనీ నందు సుమారు 300 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఉచిత కంటి పరీక్షలు, ఉచితంగా క్యాటరాక్ట్ ఆపరేషన్లు చేస్తూ మహబూబాబాద్ జిల్లాలో మంచి పేరు సంపాదించిన శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు ఇల్లందు పట్టణ కేంద్రంలో ఉచిత కంటి పరీక్ష శిభిరంను నిర్వహించారు, ఈ సందర్భంగా శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కమిటీ హాస్పిటల్ చైర్మన్ లయన్ డాక్టర్ రొయ్యరు సురేష్, సెక్రటరీ లయన్ డాక్టర్ ధరావత్ రెడ్డి నాయకులను అభినందించిన షేక్ యకుబ్ పాషా. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఉద్దేశించి షేక్ యాకూబ్ పాషా, ప్రముఖ జర్నలిస్టు షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ శ్రీసత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు నిర్వహిస్తున్న కంటి పరీక్ష శిబిరన్ని ఇల్లందు పట్టణం 12, 13 వ వార్డు ప్రజలు విజయవంతం చేయాలని, ఇలాంటి క్యాంపులు శ్రీసత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు నిర్వహించి, పేద ప్రజలకు ఉచితంగా కాంట్రాక్ట్ సర్జరీలు చేసి, పేద ప్రజలకు చూపుగా మారుతున్న శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షేపార్డ్ చైర్మన్ లయన్ డాక్టర్ రోయ్యూరు సురేష్, సెక్రటరీ లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, ఇల్లందు మండలం డాక్టర్ మురళి కృష్ణ, షేక్ యాకుబ్ పాషా, షేక్ ఇమ్మమ్, షేక్ జానీ, షేక్ చాంద్ పాషా, షేక్ శిరాజ్, శ్రీనివాస్, ఏఎన్ఎం జోన్నాడా సింధు, సుమలత, ఆశ విమల, అంగన్వాడీ టీచర్ మల్లికాంబ, ఆయా బానోత్ సుభద్ర, శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ నేత్ర వైద్య సహాయకులు అంగోత్ అఖిల్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ భూక్యా మోహన్ నాయక్, సూపర్వైజర్ రమేష్ పవర్, యూత్ నాయకులు పాషా, పాసి చిన్న బాయి, కాలే విజయాకర్, ఉమా మహేశ్వర్, షేక్ హుస్సేన్ బీ, షేక్ జుబేదా బేగం, షేక్ మహబూబి, ఇల్లందు 12, 13 వ వార్డు ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని విజయవంతం చేశారు.

# వ్యాయామం శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుతుంది: ఎమ్మెల్యే కోరం

*ఇల్లందు టౌన్, ప్రభాతవార్త:*

వ్యాయామం నిత్యం చేయడం వల్ల శారీరక, మానసిక దృఢత్వాన్ని కలుగజేస్తుందని శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని 22 వార్డులో వినయ్ ఛాలెంజర్ జిమ్ను శాసనసభ్యులు కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. నేటి కాలంలో ప్రతి ఒక్కరికి వ్యాయామం చాలా అవసరం అని . శరీరం దృఢత్వంతో అనేక ప్రయోజనాలు ఉంటాయని తెలియజేశారు. యువకులే కాకుండా ప్రతి ఒక్కరూ జిమ్‌కు రావాలని వ్యాయామం చేయాలన్నారు. గత రెండు శతాబ్దాలుగా జిమ్ నీ నడిపిస్తూ సినీ ఆర్టిస్టుల గాను ఆర్మీ పోలీస్ జాబులలో సత్తా చాటేలా చేసి మరల అత్యాధునిక పరికరాలతో నూతన హంగులతో అంతర్జాతీయ పరిణామాలతో జిమ్ ను ఏర్పాటుచేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన సినీ ఆర్టిస్ట్ అంకె పాక వినయ్ , 22వ వార్డు కౌన్సిలర్ అంకెపాక నవీన్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి చంద్రభాను, సీఐ సత్యనారాయణ , కోరం సురేందర్, సారయ్య, కిరణ్, కడారి నటరాజ్, మధుకర్, శ్రీధర్, సతీష్ పాసి, నాజీమ్, మహేష్, ఐలోని తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు......

*కోదాడ నవంబర్ 10 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం పత్తిపాక కృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. వేద పండితులు వంగిపురం పవన్ కుమార్ ఆచార్యులు బృందం చే స్వామివారికి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం,రామాయణ మన్యసూక్త హోమములు,మహా పూర్ణాహుతి వంటి కార్యక్రమాలు వైభవంగా జరిపారు. సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి స్వామివారిని అరటి పండ్లతో అలంకరించారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వార్షికోత్సవం స్వామి వారి మూల నక్షత్రం సందర్భంగా ఆదివారం, సోమవారం పాలు, పంచామృత ద్రవ్యాలతో అభిషేకాలు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్నారు.



# రేవంత్ సర్కారుకు బిటీంగా బిజెపి

### కెసిఆర్‌ను దూషించడమే కాంగ్రెస్ లక్ష్యం

### కాంగ్రెస్,బిజెపిలపై మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ధ్వజం

*కట్టంగూర్,నవంబర్ 10,ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కారుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిటీంగా మారిందని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య విమర్శించారు. ఈమేరకు ఆదివారం ఆయన కట్టంగూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్,బిజెపి పార్టీలు మధ్య చీకటి ఒప్పదం చేసుకొని రాష్ట్రంలో అవినీతి పాలన సాగిస్తున్నాయన్నారు.మూసీ ప్రక్షాళన పేరుతో 1లక్షా 50వేల కోట్ల ధనం దుర్వినియోగం అవుతుందని ప్రజలు ఆరోపిస్తున్నా కూడా బిజెపి నాయకులు దీనిపై స్పందించకుండా సిఎం రేవంత్‌రెడ్డికి మద్దతు పలుతుకున్నారన్నారు.లక్షలకోట్ల అవినీతి జరుగుతుందని తెలిసి కూడా తెలంగాణకు చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి గానీ,బండి సంజయ్ గానీ ఎందుకు మాట్లాడం లేదని చిరుమర్తి ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ధనదాహాన్ని, రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిపై బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించడంలేదని, త్వరలో బీజేపీ, రేవంత్‌రెడ్డిల మధ్య ఉన్న రహస్య ఒప్పందం బట్టబయలు కావడం తథ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల అనేక కష్టాలు పడుతుంటే రాష్ట్ర బీజేపీ నేతలు కనీసం నోరు మెదపకపోవడం సిగ్గుచేట్టాన్నారు. ఆర్ఆర్ఎస్ నేత సీఎం అయ్యాడని బీజేపీ నేతలు సంబరపడుతున్నారని, ఎప్పటికైనా సిఎం రేవంత్‌రెడ్డి బీజేపీ గూటికి చేరాల్సిందేన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని,కాంగ్రెస్ హాయంలో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైందని చిరుమర్తి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్టంలో రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి నెలరోజులు దాటినా కూడా పట్టించుకోవడంలేదని, కాటన్‌మార్కెట్ మొత్తం దళారుల చేతులోకి పోయినకూడా పట్టించుకోవడంలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి కొనుగోలు చేయించి రైతులు నష్టపోకుండా చూడాలన్న సోయిలేదని బిజెపి నేతలకు విమర్శించారు. ప్రభుత్వం కొనుగోలు చేయకున్నా పట్టించుకోవడంలేదని విమర్శించారు. తెలంగాణలో బిజెపి,రేవంత్‌రెడ్డిలు కలిసి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను తిట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, కెటిఆర్‌ను ఏవిధంగా కేసులో ఇరికించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని చిరుమర్తి విమర్శించారు. ప్రజలు దీనంతటిని గమనిస్తున్నారని రైతులను అన్నివిధాలుగా మోసపుచ్చిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి స్పష్టంచేశారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటిసి తరాల బలరామ్, మాజీ వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, మాజీ సర్పంచులు దాసరి సంజయ్, బిఆర్ఎస్ నాయకులు బీరెల్లి ప్రసాద్, పెద్ది బాలనర్సింహగౌడ్, నల్లమాద సైదులు, ఊట్కూరి శంకర్, అంతటి శ్రీను,చెరుకు నర్సింహా, పెద్ది మల్లేష్‌గౌడ్, ఐతగోని సైదులు తదితరులు పాల్గొన్నారు.



## జోనల్‌స్థాయి క్రీడాపోటీలకు సిద్ధమైన డిండి

### నేటి నుంచి 14వ తేదీ వరకు పోటీలు

*డిండి,నవంబర్ 10,ప్రభాతవార్త*

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని డిండి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల(బాలికల) పాఠశాలలో ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు 10వ జోనల్ స్థాయి క్రీడా పోటీలకు ముస్తాబైంది. ఈసందర్భంగా జరిగే పోటీలను నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇందుకు సంబంధించి డిండిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల(బాలికల)పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష అందించిన వివరాల ప్రకారం ఈక్రీడా పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 9గురుకుల పాఠశాలల నుంచి 800 మంది విద్యార్థినులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈసందర్భంగా అండర్ 14,16,18 విభాగాల్లో కబడ్డీ,ఖోఖో,వాలీబాల్, షాట్పుట్, లాంగ్‌జంప్, హైజంప్‌లతోపాటు అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈపోటీల ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్‌లతోపాటు పలువురు అధికారులు ముఖ్యఅతిథులుగా హాజరువు తున్నారని తెలిపారు. 9 పాఠశాలలకు సంబంధించిన ఆర్‌సీఓలు, డీసీఓలు,పీడీలు, పీఈటీల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొ న్నారు.పోటీలకు హాజరయ్యే వారందరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు.ఆమెవెంట పీడీలు, పీఈటీలు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చిరుమర్తి

*కట్టంగూర్,నవంబర్ 10,ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని బిఎన్‌గౌడ్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన మాజీ జడ్పీటిసి తరాల బలరామ్ సోదరుడి కుమార్తె వివాహానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి వెంట మాజీ జడ్పీటిసి తరాల బలరామ్,మాజీ వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, మాజీ సర్పంచులు దాసరి సంజయ్,బిఆర్ఎస్ నాయకులు బీరెల్లి ప్రసాద్, పెద్ది బాలనర్సింహగౌడ్, నల్లమాద సైదులు,ఊట్కూరి శంకర్,అంతటి శ్రీను,చెరుకు నర్సింహా,పెద్ది మల్లేష్‌గౌడ్, ఐతగోని సైదులు తదితరులు ఉన్నారు.



## సర్వేను పరిశీలించిన తహాశీల్దార్

*డిండి, నవంబర్ 10,ప్రభవాతవార్త*

డిండి మండల పరిధిలోని గోనకోలు,వీరబోయినపల్లి, సింగరాజుపల్లి,



చెరుకుపల్లి పోలింగ్ స్టేషన్ల పరిధిలలో 061. 0005,0006 నిర్వహించిన సామాజిక ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను డిండి మండల తహాశీల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ వెంకన్నలు పరిశీలి ంచారు.ఈసందర్భంగా ఎన్యుమరేటర్లకు పలు సలహాలు, సూచనలు అందజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా సహకార అధికారి

*చౌటుప్పల్, నవంబర్ 10 ప్రభాతవార్త*

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంను వేగవంతంగా కొనుగోళ్ల చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారి శ్రీధర్ సూచించారు. మండలంలోని చౌటుప్పల్, తాళ్లసింగారం, పంతంగి, అంకిరెడ్డిగూడెం,



గుండ్లబావి గ్రామాల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘం చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డితో కలిసి సందర్శించి పరిశీలించారు. రైతుల నుంచి వివరాలను సేకరించారు. కేంద్రాల వద్ద రైతులకు కల్పించిన సదుపాయాలు, ఏర్పాట్లు, కొనుగోళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతా ప్రమాణాలను పాటించి తీసుకవచ్చిన వెంటనే కాంటాలు అయ్యే అవకాశం ఉందని, ప్రతి రైతు నిబంధనలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి వై.రమేష్ తదితరులున్నారు.

## బిపి రాములు సేవలు మరువలేనివి : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, నవంబర్ 10 ప్రభాతవార్త*

చౌటుప్పల్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి స్వర్గీయ బట్టపోతు రాములు చేసిన సేవలను మరువలేనివని, ఆ కుటుంబం వృద్దులకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. తంగడపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బట్టపోతు రాములు 71వ జయంతి సందర్భంగా ఆయన సతీమణి మాజీ ఎంపిటిసి బట్టపోతు కరుణ కుటుంబ సభ్యులు వృద్దులకు సమకూర్చిన వాకర్స్, స్టాండ్స్, చేతి కర్రలు, బ్లాంకెట్స్‌లను మున్సిపల్ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని వృద్దులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిపి.రాములు కుమారులు బి.విక్రమ్‌కుమార్, బి.వరుణ్‌కుమార్, భావన, కౌన్సిలర్ ఉబ్బు వరమ్మ వెంకటయ్య, ఆలె నాగరాజు, అంతటి బాలరాజు, పోలోజు వనిత అనిల్‌చారి, నాయకులు ఎండి.ఖయ్యూం, శ్రీనివాస్; కేతరాజు అచ్చయ్య, ఆవుల రేణుక, గణేష్, ఉప్పునూతల నర్సింహా, బొమ్మకంటి కిషోర్, శ్యామకూర రాజయ్య, జువ్వి రఘుపతి, కొయ్యడ స్వామి, జువ్వి అశోక్, బోడ నవీన్ తదితరులున్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్ల కొర్రి..రోడ్డెక్కిన అన్నదాతలు

## -మిల్లర్లను హెచ్చరించిన ఎమ్మెల్యే బిఎల్అర్

మిర్యాలగూడ, నవంబర్ 10 ప్రభాతవార్త



అయనొక అధికార పార్టీ ఎమ్మెల్యే..ధాన్యం కొనుగోళ్లపై రైతులుపడుతున్న ఇబ్బందులను పలుమార్లు దృష్టికి తీసుకెళ్లినప్పటికీఫలితం లేకపోవడందో నయానా భయానా వారితో చర్చలు జరిపి రైతులకు న్యాయం చేయాలంటూ..లేదా రైతులను ఇబ్బంది పెడితేసహించేది లేదంటూ జిల్లా ఉన్నతాధికారుల ముందు సమీక్ష సమావేశంలో చెప్పినప్పటికీ మిల్లుల వైఖరిలో ఎలాంటి మార్పు లేదు.అధికారుల అదేశానులను సైతం మిల్లర్లు బేఖాతర్ చేయడంతో అదివారం రైతులు రోడ్డెక్కి నిరసన తెలియజేశారు. వివరాల్లోకెళ్తే మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల్లోనే మిల్లర్లు శనివారం జిల్లా అనదపు కలెక్టర్ ముందు ఇచ్చిన హామీని సైతం లెక్క చేయకుండా సిండికేట్ఆ మారిరైతులను ఇబ్బందులు పెట్టడంతో మద్దతు ధర కల్పించాలని అన్నదాతలు రోడ్డెక్కారు. అద్దంకి-నార్కట్పల్లి ప్రధాన రహదారిపై



రైతులుబైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ధాన్యం తేమశాతం పేరు ధాన్యం కొనుగోళ్లను నిలిపివేయడంతో ధాన్యం రంగు భారీ తీవ్రంగానష్టపోయే ప్రమాదం ఉందని రైతులు అందోళన వ్యక్తం చేశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మిల్లర్లు, రైతులతో మాట్లాడి అందోళన విరమింప చేశారు. మిల్లర్ల తీరు మారకుంటే మరిన్ని ధర్నాలు, రాస్తారోకోలు జరిగే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారు.మిల్లర్లను హెచ్చరించిన ఎమ్మెల్యే బిఎల్అర్రైతులు తీసుకొచ్చిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర చెల్లించాల్సిందేనని మిల్లర్లను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)హెచ్చరించారు. మిర్యాలగూడ మండలంలోని యాద్గార్పల్లి, అవంతీపురం, వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం పరిధిలో ఉన్న రైస్ మిల్లులనుఅదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం తెచ్చిన రైతులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిల్లర్ల యాజమానులతో మద్దతుధరపై చర్చించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ధాన్యానికి ఖచ్చితంగా రూ.2320 మద్దతు ధర లభించే విధంగా మిల్లర్లుకొనుగోలు చేయాలని అదేశించారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. నవంబర్ 10 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు ఆదివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహామూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఆన్ లైన్ సర్వీసును ప్రారంభించాలి

గరేడేపల్లి ప్రభతవార్త



: సమావేశంలో మాట్లాడుతున్న సోమయ్య గౌడ్నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కొరకు ఏర్పడ్డ వెల్ఫేర్ బోర్డులో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాలను ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు కార్మికులకు అందకుండా చేస్తోందని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్య గౌడ్ అన్నారు. మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో ఆదివారం సమావేశం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారెంటీల పేరుతో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న కార్మిక వ్యతిరేక విధానాలు సరికాదని, మొండిగా వ్యవహరించిన ఏ ప్రభుత్వం, పాలన కొనసాగించినట్లు చరిత్రలో లేదన్నారు. కార్మిక సంఘాల పట్ల ప్రభుత్వ అమలు చేస్తున్న విధానాలను మార్చుకోకపోతే కార్మిక ఆగ్రహానికి గురి కావలసి వస్తుందని, కార్మికులకు పోరాటాలు కొత్త కాదని సరైన సమయంలో తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉంటారని హెచ్చరించారు. వెల్ఫేర్ బోర్డ్ క్లెయిమ్ లను గత రెండు నెలలుగా మీ సేవ కేంద్రాల్లో ఆన్లైన్ సర్వీసులు మూసివేయడం జరిగిందని తద్వారా కార్మికులు నష్టపోతున్నారని తెలిపారు. తక్షణమే క్లైములను కార్మికులకు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే నిర్ణయాన్ని విరమించుకొని ప్రభుత్వమే నేరుగా సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు, వెలిదండ గ్రామ అధ్యక్షులు చామకూరి గోపీచంద్, ప్రధాన కార్యదర్శి పోతబత్తిని బాజీ, గండు స్వామి, ఉదయ్, చిట్టిబాబు, లక్ష్మయ్య, వీరస్వామి, వెంకన్న, నారాయణ, సాంబయ్య, వెంకటేశ్వర్లు, ప్రశాంత్, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదు ప్రక్రియను ప్రోత్సహించేందుకు ప్రణాళికలు

## -జిల్లా కలెక్టర్ హనుమంత రావు

భూధాన్పోచంపల్లి, ప్రభాతవార్త :

రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటర్ల నమోదు ప్రక్రియను ప్రోత్సహించేందుకు ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెయిన్ నిర్వహించడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు ఆదివారం పోచంపల్లి మండలం లోని పోచంపల్లి ,నారా యణగిరి, జూలూరు, పెద్దగూడెం, జగత్ పల్లి, నారాయణగిరి, భీమనపల్లి, రేవనపల్లి, శివారెడ్డి గూడెం, ఇంద్రియాల మండలాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఓటర్ల నమోదు కొరకు రెండు రోజుల స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ సమ్మరీ రివిజన్ తీరును కలెక్టర్ తనిఖీ



చేయడం జరిగింది . అనంతరం జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఇంటింటి పరిశీలన సందర్భంగా గుర్తించిన కొత్త ఓటరు పేర్లు ఓటరు జాబితాలో చేర్చబడ్డాయా లేదా అని క్షుణ్ణంగా పరిశీలించాలని బి



ఎల్

ఓ సూపర్వైజర్లకు సూచించారు. తెలిపారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తప్పక తమ ఓటును నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ఈ క్రమంలో ఫారం 6,ఫారం 7,ఫారం 8 కి సంబంధించిన వివరాలు అడిగితెలుసుకున్నారు. కొత్తగా నమోదు చేయబడిన ఓటర్ల పేర్లను నమోదు చేయడమేకాకుండా, మరణించినవారి పేర్లను తొలగించాలని, అలాగే డబుల్ నమోదైన ఓటర్ల పేర్లను కూడా తొలగించాలని జిల్లా ఎన్నికల అధికారి పోలింగ్ బూత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## -రోడ్ల పక్కన ఉన్న చెట్లును తొలగించాలని ఆదేశం

పోచంపల్లి మండలం జగత్ పల్లి గ్రామంలో రోడ్డు పక్కన కనిపించకుండా చెట్ల మధ్యల బావి ప్రమాదకరంగా ఉండడం వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండడం తో రైతుల విజ్ఞప్తి మేరకు వెంటనే ఆ చెట్లను తొలగించి రోడ్డు వెడల్పు చేయాలని పంచాయతీ రాజ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ అధికారులు చెట్లను తొలగించేందుకు పనులను ప్రారంభించారు.

# కల్వలపాలెంలో పడకేసిన పారిశుధ్యం

మాడుగులపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త :

మండలంలోని కల్వలపాలెం గ్రామంలో పంచాయతీ సెక్రటరీ బదిలీ అయినప్పటి నుండి మూడు నెలలలో ముగ్గురు ఇంచార్జి సెక్రటరీలు వచ్చిపోయారని సర్పంచ్ పదవి కాలం ముగియడం, రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేకపోవడం, గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ పర్యవేక్షణ ఉండాల్సి ఉండగా ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ కుడా లేకపోవడంతో ఇంచార్జ్గా వ్యవహారిస్తున్న సెక్రటరీలు పూర్తి స్థాయిలో సమయం కేటాయించలేకపోవడం, గ్రామ పంచాయతీ సిబ్బందికి గత ఏడు నెలలుగా జీతాలు అందకపోవడం, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ కూడా హైడ్రాలిక్ విరిగి రిపేర్ చేసే పరిస్థితి లేదని అందుకు నిధులున్న శాంక్షన్ చేసే అధికారి లేక గ్రామంలో చెత్త చెదారం పేరుకు పోయిందని, డ్రైనేజిలలో మురుగు నీరు నిలిచి దోమలు, దుర్వాసన వెదజల్లుతుందని, వారం రోజుల క్రితం గ్రామ పంచాయతీ సిబ్బంది తమ జీతాల గురించి ఎంపిడివోకు వినతిపత్రం అందచేసినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇకనైనా గ్రామంలో నెలకొన్న పరిష్కరించాలని, తమ జీతాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని గ్రావ ుపంచాయతీ సిబ్బంది అధికాంులను కోరారు.

